## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 7 | గురువారం, ఏప్రిల్ 11, 2024 | RNI NO: APTEL16151 | పేజీలు : 8 | వెల : 2




## ఇదీ మా ప్రోగ్రెస్ రిపోర్ట్: సీఎం వైఎస్ జగన్

**మే 13వ తేదీన జరగబోయే ఎన్నికలు కేవలం ఎమ్మెల్యేలను, ఎంపీలను ఎన్నుకునేవి మాత్రమే కావు. గత 58 నెలలుగా మీ పిల్లల చదువులు, వారి భవిష్యత్, అక్కచెల్లెమ్మల సాధికారత, అవ్వాతాతల సంక్షేమం, రైతులకు అందుతున్న భరోసా, పేద సామాజిక వర్గాలకు అందిన న్యాయం.. ఇవన్నీ కూడా కొనసాగి మరో రెండు అడుగులు ముందుకు వేయాలా.. లేక మోసపోయి అంధకారంలోకి వెళ్లాలా అన్నది నిర్ణయించే ఎన్నికలని కూడా గుర్తుంచుకోవాలి. ఇవి జగన్‌కు, చంద్రబాబుకు మధ్య జరుగుతున్న ఎన్నికలు కావు. పేదలకు, చంద్రబాబు మోసాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలు. ఈ ఎన్నికల్లో మీ బిడ్డ జగన్‌ది పేదల పక్షం.**

**- సీఎం వైఎస్ జగన్**

### పిడుగురాళ్ల సభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్

గుంటూరు: ఉద్యోగాలివ్వడంలో.. రైతులు, మహిళల అభ్యున్నతికి కృషి చేయడంలో, అన్ని వర్గాల ప్రజలకు మేలు చేయడంలో చంద్రబాబు ఇస్తున్నది బోగస్ రిపోర్టు అయితే, వైఎస్ జగన్ ఇస్తున్నది కళ్లెదుటే కనిపిస్తున్న ప్రోగ్రెస్ రిపోర్టు అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మనందరి ప్రభుత్వ హయాంలో 2.31 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడమే కాకుండా స్వయం ఉపాధి రంగాన్ని ప్రోత్సహించామని చెప్పారు. మొట్ట మొదటిసారిగా ఎంఎస్ఎంఈలకు చేయూతనిచ్చింది మీ బిడ్డ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. వాహన మిత్ర, నేతన్న నేస్తం, జగనన్న తోడు, జగనన్న చేదోడు, మత్స్యకార భరోసా, చేయూత, ఆసరా, సున్నా వడ్డీ.. ఇలా అన్ని విధాలా ప్రోత్సహించబట్టే స్వయం ఉపాధి రంగం ఈరోజు తన కాళ్ల మీద తాను నిలబడగలుగుతోందన్నారు. తద్వారా రాష్ట్ర ఆర్థిక చక్రం పరుగులు పెడుతోందని చెప్పడానికి గర్వపడుతున్నానని చెప్పారు. 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రలో భాగంగా బుధవారం ఆయన పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో జరిగిన సభలో మాట్లాడారు. ఈ జన సంద్రాన్ని చూస్తుంటే నెల రోజుల్లోనే పట్టపగలు కోటప్పకొండ తిరునాళ్లు కనిపిస్తోందని అన్నారు. ఐదేళ్ల మన ప్రభుత్వంలో ఇంటింటికీ వచ్చిన అభివృద్ధిని, సంక్షేమాన్ని, లంచాలు, వివక్ష లేని పాలనను.. ఆ దుష్ట కూటమి, ఎల్లో మీడియా కబంధ హస్తాల నుంచి కాపాడుకునేందుకు పలనాటి సీమ పౌరుషంతో జన సముద్రంగా మారిన దృశ్యం కనిపిస్తోందని చెప్పారు.

## కవిత పిటిషన్‌కు రిప్లై అవసరం లేదు: సీబీఐ



ఢిల్లీ : లిక్కర్ స్కాం కేసులో అరెస్టైన తనను సీబీఐ ఇంటరాగేషన్ చేయడాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కోర్టులో సవాల్ చేశారు. ఈ పిటిషన్‌పై ఇవాళ ఢిల్లీ రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టులో విచారణ జరిగింది. ఈ పిటిషన్‌కు సంబంధించి సీబీఐ నుంచి తమకు కౌంటర్ రిప్లై అందలేదని కవిత తరపు న్యాయవాది జడ్జి కావేరీ బవేజా దృష్టికి తీసుకెళ్లగా.. ఆ అవసరం లేదంటూ సీబీఐ బదులిచ్చింది. పిటిషన్‌పై విచారణ మొదలుకాగానే సీబీఐ రిప్లై తమకు అందలేదని కోర్టుకు తెలిపారు కవిత తరపు లాయర్. అయితే శనివారమే(ఏప్రిల్ 6వ తేదీన) తాము కవితను ప్రశ్నించామని, కాబట్టే కౌంటర్ దాఖలు చేయాల్సిన అవసరం లేదని సీబీఐ కోర్టుకు తెలిపింది. అయితే.. భవిష్యత్తులో జరిగే విచారణకు తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలని జడ్జి కావేరీ ఈ సందర్భంగా సీబీఐని ఆదేశించారు. మరోవైపు సీబీఐ రిప్లై ఇవ్వలేదన్న అంశంపై వాదనలు వినిపిస్తామంటూ కవిత తరపు న్యాయవాది కోర్టును కోరారు. దీంతో.. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణ ఈనెల 26కు వాయిదా వేసింది కోర్టు. ఢిల్లీ లిక్కర్ కుంభకోణం కేసులో కోర్టు కవితను తీహార్ జైల్లోనే విచారించేందుకు సీబీఐకు ఏప్రిల్ 5వ తేదీన ప్రత్యేక న్యాయస్థానం అనుమతి ఇచ్చింది. అయితే.. తన వాదన వినకుండానే సీబీఐకి అనుమతి ఇవ్వడాన్ని ఆమె సవాల్ చేశారు. ఈ అంశంపై విచారణ చేపట్టాలని కవిత తరపు న్యాయవాది నితీష్ రాణా కోర్టులో మెన్షన్ చేశారు. ఈ పిటిషన్‌పై కౌంటర్ దాఖలుకు సీబీఐ సమయం కోరడంతో.. గడువు ఇస్తూ పిటిషన్‌పై విచారణ ఇవాళ్టికి వాయిదా వేసింది.

### ఫోన్ ట్యాపింగ్ కేసు

## రాధాకిషన్‌రావు రిమాండ్ పొడిగింపు



హైదరాబాద్: తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి రోజుకో ట్విస్ట్ చోటుచేసుకుంటోంది. తాజాగా ఈ కేసు వ్యవహారంలో టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు రిమాండ్‌ను కోర్టు పొడిగించింది. ఈ క్రమంలో ఏప్రిల్ 12 వరకు రిమాండ్ విధించిన అనంతరం ఆయనను చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా, ఫోన్ ట్యాపింగ్ కేసులో రాధాకిషన్‌రావుకు సంబంధించి వారం రోజుల కస్టడీ నేటితో ముగియడంతో పోలీసులు ఆయన్ను నాంపల్లి కోర్టులో హాజరుపరిచారు. ఇక, విచారణ సందర్భంగా తనను జైలులో లైబ్రరీకి వెళ్లేందుకు అనుమతించడం లేదని రాధాకిషన్‌రావు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. జైలు సూపరింటెండెంట్‌ను సైతం కలవనీయడం లేదని తెలిపారు. దీంతో, పోలీసులను న్యాయమూర్తి పిలిపించి ప్రశ్నించారు. లైబ్రరీలోకి అనుమతించడంతో పాటు సూపరింటెండెంట్‌ను కలిసేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం, న్యాయస్థానం ఈ నెల 12 వరకు రిమాండ్‌ను పొడిగిస్తున్నట్లు పేర్కొంది. ఇదిలా ఉండగా.. ఈ కేసుపై కాంగ్రెస్ ప్రభుత్వం ఫుల్ ఫోకస్ పెట్టింది. ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ కోసం స్పెషల్ పీపీను ప్రభుత్వం నియమించనుంది. పోలీసులు నెల రోజులుగా ఫోన్ టాపింగ్ కేసు విచారిస్తున్నారు. ఇప్పటికే ఈ కేసులో నలుగురు అధికారులను అరెస్టు చేశారు. మాజీ డీసీపీ రాధా కిషన్ రావు, మాజీ అడిషనల్ ఎస్పీలు భుజంగరావు తిరుపతన్న, మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావులు అరెస్టు అయిన విషయం తెలిసిందే. హై ప్రొఫైల్ కేసు కావడంతో ప్రత్యేక పీపీని నియమించాలని నిర్ణయించినట్లు సమాచారం.



## సీఎం కేజ్రీవాల్ ప్రభుత్వానికి షాక్.. మంత్రి రాజీనామా

ఢిల్లీ : మద్యం పాలసీ కేసులో అరెస్టై తీహార్ జైలులో ఉన్న సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ షాక్ తగిలింది. బుధవారం ఆమ్ ఆద్మీ పార్టీ నేత, ఢిల్లీ మంత్రి రాజ్ కుమార్ ఆనంద్ తన పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆప్ నుంచి బయటకు వెళ్తూ ఆ పార్టీపై, సీఎం కేజ్రీవాల్‌పై విమర్శలు గుప్పించారు. అవినీతి నిర్మూలనే లక్ష్యంగా స్థాపించిన ఆమ్ ఆద్మీ 'అవినీతిలో పాలుపంచుకున్న' పార్టీగా పతనమైందని అన్నారు. 'అవినీతిపై పోరాటంలో బలమైన సందేశాన్ని చూసిన తర్వాత నేను ఆప్‌లో చేరాను. నేడు, పార్టీ అవినీతి కార్యకలాపాల మధ్యలో కూరుకుపోయింది. అందుకే నేను వైదొలగాలని నిర్ణయించుకున్నాను' అని గిరిజన శాఖ మంత్రి రాజ్ కుమార్ ఆనంద్ తెలిపారు.

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నివాసంలో భువనగిరి ముఖ్యనేతలతో రేవంత్ సమావేశం

### భేటీకి రాజగోపాల్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇతర ముఖ్య నేతలు హాజరు.. ముఖ్య నేతలకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం



హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నివాసంలో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేతల సమావేశం జరిగింది. ఈ భేటీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇతర ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు హాజరయ్యారు. ముఖ్య నేతలకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి ఈ నెల 21న నామినేషన్ దాఖలు చేయనున్నారు. అదే రోజున సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ ఉండనుంది. ఆ తర్వాత మే మొదటి వారంలో మరో బహిరంగ సభను నిర్వహిస్తారు. ఈ సభకు ప్రియాంకగాంధీ హాజరు కానున్నారు.

### సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల ప్రకారం పని చేసి గెలిపిస్తాం: కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల ప్రకారం పని చేసి లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం జూబ్లీహిల్స్‌లోని రాజగోపాల్ రెడ్డి నివాసంలో భువనగిరి లోక్ సభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేతల సమావేశం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి నేతలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... రంజాన్ తర్వాత తాము ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించుకున్నామన్నారు. భువనగిరి లోక్ సభ నియోజకవర్గంలో అసలు బీఆర్ఎస్ లేనే లేదన్నారు. తమకు ఇక్కడ బీజేపీతోనే పోటీ అని పేర్కొన్నారు. 21న పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ దాఖలు చేస్తారని తెలిపారు. మే మొదటివారంలో పార్టీ అగ్రనాయకురాలు ప్రియాంకగాంధీ తెలంగాణకు రానున్నారని తెలిపారు. ఓవర్ కాన్ఫిడెన్స్‌గా వెళ్లకుండా కలిసికట్టుగా పని చేసి భువనగిరిలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తామన్నారు.



## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం.. ఈడీకి ఫిర్యాదు

హైదరాబాద్: తెలంగాణలో సంచలనం సృష్టిస్తున్న ఫోన్‌ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో మనీలాండరింగ్ కోణాన్ని విచారించాలని హైకోర్టు న్యాయవాది సురేష్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ)ని కోరారు. ఈ మేరకు బుధవారం(ఏప్రిల్ 10) ఆయన ఈడీకి ఫిర్యాదు చేశారు. ఈ కేసులో పీఎంఎల్‌ఏ చట్టం కింద కేసు నమోదు చేయాలన్నారు. ప్రముఖ వ్యాపారుల ఫోన్‌లు ట్యాప్ చేసి వారిని బ్లాక్ మెయిల్ చేయడం ద్వారా కోట్లు వసూలు చేశారని, ఈ డబ్బును పోలీసు వాహనాల్లో ఎన్నికల కోసం తరలించారని నిందితులే ఒప్పుకున్న విషయాన్ని ఆయన ఫిర్యాదులో ప్రస్తావించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో అసలు నిందితులను ఇప్పటివరకు విచారించలేదని, ఈడీ కేసు నమోదు చేసి విచారిస్తే అసలు నిందితులు బయటికి వస్తారని ఫిర్యాదులో తెలిపారు. కాగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాజకీయ నాయకులతో పాటు పలు రంగాలకు చెందిన ప్రముఖుల ఫోన్‌లు ట్యాప్ చేసిన కేసులో పోలీసులు ఇప్పటికే ముమ్మర దర్యాప్తు జరుపుతున్నారు. అప్పట్లో ఇంటెలిజెన్స్ బ్యూరోలో కీలక పాత్ర వహించిన పలువురు పోలీసు ఉన్నతాధికారులను ఈ కేసులో ఇప్పటికే అరెస్టు చేసి విచారిస్తున్న విషయం తెలిసిందే. గత ప్రభుత్వంలో ఎస్ఐబీ చీఫ్‌గా పనిచేసి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రభాకర్‌రావు ప్రస్తుతం అమెరికాలో ఉన్నారు.

# నేను రైతు బిడ్డనే నంటూ ఎద్దుల బండి పై ఎక్కి జనసేన జెండాను ఎగరవేసిన "ఎన్డీఏ కూటమి అభ్యర్థి అరవ శ్రీధర్'

**ఎన్డీఏ కూటమి "జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి అరవ శ్రీధర్ కు" హారతులిచ్చి.. నీ రాజునలు పలికిన పల్లె ప్రజలు**

**ఈ పి ఆర్ కండ్రిక పంచాయితీ... దేశెట్టిపల్లి ,లక్ష్మీపురం, లక్ష్మీ గార్డెన్స్.. మీకు ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ భరోసా ఇచ్చిన అన్నపూర్ణాదేవి ముక్క వరలక్ష్మి వారు.**

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్:- ఏప్రిల్ 10 జనసముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రైల్వే కోడూర్ నియోజకవర్గం లోవి పీ ఆర్ కండ్రిక పంచాయతీలొ ,దేశెట్టిపల్లి గ్రామం, లక్ష్మీపురం ఏస్ టీ కాలనీ ,లక్ష్మిపురం గార్డెన్స్ నందు నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ముక్కా రూపానందరెడ్డి సతీమణి అన్నపూర్ణాదేవి ముక్క వరలక్ష్మి వారు,యువనాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి సతీమణి శిరీష వారు,మరియు ఎన్డీయే కూటమి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి అరవ శ్రీధర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులు తాతం శెట్టి నాగేంద్ర, స్టేట్ సెక్రటరీ ,ఎస్వీ గోపాల్ ఎంబీసీప్రెసిడెంట్ .. పగడాల వెంకటేష్ .దిండు గంగయ్య , కాటారు చెంగయ్య ,బేధం నవీన్ ,పగడాల అంజన్ కుమార్, వరికూటి నాగరాజు, సర్పంచ్ సంయుక్త , మాజీసర్పంచ్ పుష్పాలత , అనిత దీప్తి, గిరి, ముప్పాల రాజశేఖర్ రాజు ,పుల్లంపేట కూటమి అభ్యర్థులు ఓబులవారిపల్లి కూటమి అభ్యర్థులు, చిట్వేల్ మండలం కూటమి అభ్యర్థులు, పెనగలూరు మండలం కూటమి అభ్యర్థులు, రైల్వే కోడూరు నుండి కూటమి అభ్యర్థులు, నాయకులు ,కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .



## రైల్వే కోడూర్ "కౌసర్ మసీద్" నందు ఇఫ్తార్ విందుకు మత పెద్దల ఆహ్వానం మేరకు విచేసిన "ముక్కసాయి వికాస్ రెడ్డి".. ఎన్డీఏ జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరవ శ్రీధర్



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ :- ఏప్రిల్ 10 జనసముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోరైల్వే కోడూరు పట్టణములో కౌసర్ మసీద్ నందు ఇఫ్తార్ విందుకు ముస్లిం మత పెద్దల ఆహ్వానం మేరకు రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ శ్రీముక్కరూపానంద రెడ్డి తనయుడు ముక్క సాయి వికాస్ రెడ్డి మరియు జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ ఆరవ శ్రీధర్... హాజరయ్యారు, ఈ కార్యక్రమ ముఖ్య నిర్వాహకులు బైక్ మెకానిక్ అబ్దుల్ రెహమాన్ ( మాను ) , రహమత్ ఖాన్ , సయ్యద్ ఇంతియాజ్ భాష,సయ్యద్ ఆఫీసుల్లా, సయ్యద్ అమీర్ భాష, షేక్ రిజ్వాన్, షేక్ వలి, సయ్యద్ అస్లాం భాష, సయ్యద్ అహ్మద్,మొదలగు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.ముఖ్య నిర్వాహకులు బైక్ మెకానిక్ అబ్దుల్ రెహమాన్ ( మాను ) మాట్లాడుతూ ఇక్కడికి విచ్చేసినటువంటి ముఖ్యఅతిథి ముక్క సాయి వికాస్ రెడ్డి యొక్క కుటుంబం రాజకీయపరంగా కాకుండా మీరు స్థాపించిన ఫౌండేషన్ పరంగా చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాల ద్వారా మీ కుటుంబం పైన చాలా అభిమానం ఏర్పడింది. అదేవిధంగా ముక్క రూపనంద రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఎన్నో వందల మందికి ఆర్థికంగానూ మరియు వైద్య పరంగాను మన తన అని తేడా లేకుండా అందరిని మీ కుటుంబ సభ్యుడిగా భావించి అండగా



ఉంటూ భరోసా ఇస్తూ వస్తున్న మీ కుటుంబానికి మా అభినందనలు. అదేవిధంగా రాజకీయంతో సంబంధం లేకుండా మీరు ఎంతోమందికి అన్ని విధాలు అండగా ఉండడం అల్లా యొక్క ఆశీస్సులు మీ కుటుంబం పై ఎల్లవేళలా ఉండాలని ప్రార్థిస్తున్నాము.! అంటూ మసీదులో ఉన్నటువంటి పెద్దలు మత గురువులు ఆశీర్వదించడం జరిగినది..

## రైల్వే కోడూరు నియోజకవర్గంలొ నేషనల్ కాంగ్రెస్ పార్టీ "ఎమ్మెల్యే అభ్యర్థి గోశాల దేవి".... తమ సొంత గ్రామం నుండి ప్రచారాన్ని మొదలుపెట్టారు

**ఉగాది పర్వదినాన గ్రామ దేవత అయిన" గంగమ్మ గుడి వద్ద" కర్ర పత్రాలు ఉంచి గంగమ్మ తల్లి దీవెనలతో మొదలుపెట్టడం.**

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఏప్రిల్ 10 జన సముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజక వర్గం ఉగాది శుభ సందర్భముగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గోసాల దేవి అనంతం పల్లె పంచాయతీ జానకిపురం ఎస్సీ కాలనీలో గంగమ్మ గుడి దగ్గర కాంగ్రెస్ పార్టీ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అభ్యర్థి గోసాల దేవి పుల్లంపేట సొంత మండలం స్థానిక పంచాయతీ అనంతంపల్లి ప్రచారం మొదలుపెట్టారు... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్ల కదిరిగాల శాంతయ్య పుల్లంపేట మండల అధ్యక్షుడు సిగమాల రమేష్ రైల్వే కోడూరు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నన్నం శివకృష్ణ పుల్లంపేట యూత్ కాంగ్రెస్ నాయకులు సినిమాల రవి. ఈ సందర్భంగా రైల్వేకోడూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గోసాల దేవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమిని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ 9 గ్యారెంటీలు పద కానీ రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఈ రాష్ట్రంలో సీఎం అవుతారని గోసాల దేవి హర్షం వ్యక్తం చేశారు చెయ్యి చెయ్యి కలుపుదాం కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాం మీ ఊరు ఆడపడుచును ఒక్కసారి నాకు అవకాశం కల్పించాలని రైల్వే కోడూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే ఏ సమస్య ఉన్నా కూడా మీ కోసం పోరాటం చేసి



చేస్తానని ఈ రాష్ట్రంలో వైసిపి గవర్నమెంట్ ఎస్సీల పైన ముస్లింల పైన దాడులు రేపులు భూ కబ్జాలు ఎక్కువైనాయని కేంద్రంలో బిజెపి పార్టీ క్రిస్టియన్లు పైన ముస్లింలు పైన దాడులు మళ్లీ కనుక అటు కేంద్రంలోనూ ఇటు రాష్ట్రంలో వైసీపీ పాలన వస్తే రాజ్యాంగాన్ని కూడా రద్దు చేస్తారని చెప్పుకొచ్చారు.

# రైల్వే కోడూరు నియోజిక వర్గం.. ఎన్డీయే కూటమి ఆత్మీయ సమావేశం

**నియోజకవర్గం ప్రజల దీవెన, అభిమానం, ప్రేమ ,మన ఎన్డీఏ పార్టీ పైనే ఉంది.. కనుక గెలుపు తధ్యం అంటూ చెప్పుకొచ్చారు**

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ :- ఏప్రిల్ 10 జన సముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోరైల్వే కోడూర్ కూటమి అభ్యర్థులు టీడీపీ పార్టీ ఇంచార్జీ ముక్కా రూపానంద రెడ్డి , మరియు మాజీ టీడీపీ ఇంచార్జీ విశ్వనాథ నాయుడు , టీడీపీ అబ్జర్వర్ హేమాబరద రావు , జనసేన పార్టీ ఇంచార్జీ తాతం శెట్టి నాగేంద్ర , బీజేపీ ఇంచార్జి గడ్డం చంగల్ రాజు ...అధ్యక్షతన ఎన్డీఏ కూటమి ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ ఇన్చార్జి ముక్క రూపనంద రెడ్డి వారు మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ మరియు లోక్ సభ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కూటమి నాయకులకు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేయడం జరిగింది...,రైల్వే కోడూరు కూటమి అభ్యర్థి అరవ శ్రీధర్ గెలుపు కోసం మనమందరం కలిసి పని చేద్దామని కూటమి కార్యకర్తలందరినీ కలుపుకొని పోతామని అలాగే ఏ కార్యకర్తకైనా ఏలాంటి కష్టం వచ్చినా ,పోలీసులతో ఇబ్బందులు ఎదురైనా వాటన్నింటినీ ఎదుర్కొని కార్యకర్తలు అందరికీ అండగా ఉంటానని మాట ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో మచినేని విశ్వేశ్వర నాయుడు , అనంతయ్య యాదవ్ ,కమతం నాగరాజు,లాయర్ బాలాజీ,నాయిదోరి రమణ , జి.వేంకటేశ్వర రాజు ,కొత్త బాలకృష్ణ ,కొమ్మ శివ,కూటమి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు .కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అరవ శ్రీధర్ గారు మాట్లాడుతూ .. తనకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించిన జనసేనా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కి మరియు టీడీపీ పార్టీ ఇంచార్జీ ముక్కా రూపానంద రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు అలాగే నా గెలుపు కోసం పని చేస్తున్న కూటమి నాయకులకు కార్యకర్తలకు రుణపడి ఉంటానని ఎన్నికల్లో విజయం సాధించాక రైల్వే కోడూరు అభివృద్ధికి కృషి చేస్తానని ,ప్రతి పేదవాడి కష్టాన్ని తీరుస్తానని మాట ఇచ్చారు..



## సురక్ష కార్యక్రమం ద్వారా తమ ఆరోగ్య సమస్యను సత్వరమే పరిష్కరించుకోవచ్చు.. డాక్టర్ ఎం నాగేశ్వరావు వెల్లడి



జన సముద్రం నీ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 10ఏలూరు నగర పరిధిలో ప్రతి బుధవారం జరిగే ఆరోగ్య సురక్ష ఉచిత వైద్య సేవలను నగర ప్రజలు వినియోగించుకోవాలని తద్వారా తమ ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవచ్చని ొజిల్లా ఇమ్యు నైజేషన్ అధికారి డాక్టర్ ఎం నాగేశ్వ రరావు, మునిసిపల్ అడిషనల్ కమిషనర్ వీ. చంద్రయ్య సూచించారు స్థానిక ఏలూరు పట్టణ ఆరోగ్య కేంద్రం జ్వాలా పరమేశ్వరి కాలనీలో JP COLONY లో జరుగుతున్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్య కేంద్రాన్ని జిల్లా ఎమినేషన్ అధికారి డాక్టర్ ఎం నాగేశ్వరావు సందర్శించి వైద్య సిబ్బంది అందరూ ఆరోగ్య సురక్ష ద్వారా లభిస్తున్న ఉచిత వైద్య సేవలు గూర్చి, ఉచిత వైద్య పరీక్షలు గూర్చి ప్రజలందరికీ చెప్పి ఎక్కువమంది ఈ వైద్య సదుపాయం పొందే విధంగా ప్రజలను సన్నద్ధ పరచాలని దాదాపు 63 రకాల ఉచిత రక్త పరీక్షలు, స్పెషలిస్ట్ డాక్టర్స్ ఉచిత వైద్య పరీక్ష చేస్తారని ప్రజలందరూ ఈ సదుపాయం ఉపయోగించిన కోరారు ఈ శిబిరంలో



ప్రముఖవైద్యులు ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ AVR మోహన్ పాల్గొని రోగున్ పరీక్షించి ఉచిత మందులు ఉచిత వైద్య సలహాలు ఇవ్వడం జరిగింది మున్సిపల్ అడిషనల్ కమిషనర్ వి. చంద్రయ్య రోగులతో ముఖాముఖి సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో UPHC వైద్యధికారి డాక్టర్ నీలిమ, అసిస్టెంట్ మలేరియా అధికారి జే గోవిందరావు హెల్త్ సూపర్వైజర్ హైమావతి హెల్త్ అసిస్టెంట్ ఎం శ్రీనివాసరావు ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు



## బాబు సూపర్ సిక్స్ పథకాల కార్యక్రమం లో పాల్గొన్న టీడీపీ కార్యకర్తలు

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 10, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల.నియోజకవర్గ తెలుగుదేశం ,జనసేన, బీజేపి పార్టీల ఉమ్మడి యంఎల్ఏ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలో బాబు సూపర్ సిక్స్ కార్యక్రమం లో భాగంగా 62వ బూత్ ఇంచార్జ్ వంకాయలపాటి రాజీవ్ కుమార్ మరియు యూనిట్ ఇంచార్జ వంకాయలపాటి నరేష్ కుమార్ తదితరులు పాల్గొని పథకాలు గురించి ఓటర్లు కి వివరించడం జరిగింది. టీడీపీ అధికారంలోకి రాగానే అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## టిడిపి ప్రచార రథంపై గొడ్డళ్లతో వైసీపీ నాయకుల దాడి ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న ఆగని దాడులు జిల్లా ఎస్పీ మారినా ఆగని వైసీపీ మూకల దాడులు



కాకతీయన్యూస్, ఏప్రిల్ 10, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, రెంటచింతల మండలం. పల్నాడు జిల్లా ఎస్పీ వైసీపీకి అనుకూలంగా పని చేస్తున్నా రంటూ కొన్ని సంఘటనలను ఉదా హరిస్తూ ఎన్నికల కమిషనర్ కు ఫిర్యాదు చేయడంతో రాష్ట్ర ఎన్నికల కమిషన్ పల్నాడు జిల్లా ఎస్పీని మార్చి నూతన వారిని నియమించారు, అయినప్పటికీ పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గ టిడిపి శ్రేణులపై, ప్రచార రథాలపై వైసీపీ మూకల దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. మంగళవారం రాత్రి రెంటచింతల మండల పరిధిలోని మంచికల్లు గ్రామంలో నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు టిడిపి ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలకు సంబంధించిన ఎన్నికల ప్రచార రథం పై వైసీపీ నాయకులు గొడ్డళ్లు పలు రకాల మారనాయుధులతో ప్రచార రథం పై దాడి చేశారు. ఈ దాడిలో ఎల్ఈడి స్క్రీన్ పూర్తిగా ధ్వంసం అయింది, ప్రచార రథం పూర్తిగా ధ్వంసం అయింది. ఈ దాడిలో ప్రచార రథం డ్రైవర్ తో పాటు సహాయకులు తీవ్ర గాయాల పాలయ్యారు. జిల్లా ఎస్పీ మారినప్పటికీ వైసీపీ శ్రేణులు యదేచ్ఛగా టిడిపికి చెందిన ఆస్తులపై, వ్యక్తులపై దాడులు కొనసాగుతుండటం పట్ల త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరుగుతాయా , విధ్వంసాలు జరుగుతాయా అనే భయాందోళనలో నియోజకవర్గ ప్రజలు ఉన్నారు.





## 15వ వార్డు , 2వ వార్డు లో జరిగిన ఇంటింటికి జూలకంటి కార్యక్రమం

జనసముద్రంన్యూస్,ఏప్రిల్ 10, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల టౌన్.పట్టణంలోని 15వ వార్డు , 2వ వార్డు లో నియోజకవర్గ ఎన్డీయే కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి సతీమణి శోభారాణి ఇంటింటికి ప్రచారం నిర్వహించటం జరిగింది.ఈ కార్యక్రమం మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ ప్రచార కార్యక్రమం లో యెనుముల కేశవరెడ్డి, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ గుమ్మడి నాసరయ్య, బూత్ ఇంచార్జ్ బండ్ల బ్రహ్మం, బండ్ల శ్రీను, పులుసు లక్ష్మా రెడ్డి, ఆవుల వేంకంటేశ్వర రెడ్డి, నర్రా గురవా రెడ్డి,మరియు జనసేన పార్టీ మాచర్ల నియోజకవర్గ అధికార ప్రతినిధి నక్షత్ర ప్రసాద్, బీజేపీ మాచర్ల టౌన్ అధ్యక్షులు ఓర్సు క్రాంతికుమార్,టీడీపీ , జనసేన, బిజెపి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తెలుగు వీర మహిళలు పాల్గొన్నారు.

# కొత్తూరు జ్యూట్ మిల్లు మూయటంవలన 2500 కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సంఘు నాయకులు

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 10 చట్టవిరుద్ధంగా మూసివేసిన కొత్తూరు జూట్ మిల్లును తెరిపించాలని కోరుతూ అనుబంధ సంఘాలు హేష్ఎన్ జూట్ మజ్దూర్ లియూనియన్, మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్, జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ (జెసిఎల్)లి లికార్యాలయాల వద్ద ధర్నా చేయటం జరిగినది.లిఅనంతరం జూట్ మిల్లును తెరిపించాలని లికోరుతూ మెమోరాండ పత్రం అధికారులకు ఇవ్వడం జరిగినది. ది,10.04.2024 తేదీన జరిగిన ఈ ధర్నా ఉద్దేశించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. పోరారి, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్ష లు కె.వి.రమణ, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు లు మాట్లాడుతూ ది,08.04.2024వ తేదీన కొత్తూరు జ్యూట్ మిల్లు మూసివేస్తున్నట్టు మేనేజ్మెంట్ ప్రకటించినది, ప్రభుత్వ అధికారులకు గాని, కార్మిక సంఘాలకు గాని ఎటువంటి సమాచారం లేకుండా చట్ట విరుద్ధంగా జూట్ మిల్లును మూసివేసినారు యజమాని ఆలోచన సరైంది కాదని తక్షణం మిల్లు నడిపించే విధంగా సమాలోచన చేయాలని డిమాండ్ చేసినారు. రమారమిగా 2500 మంది కార్మికులు పనిచేస్తున్న కొత్తూరు జూట్ మిల్లులో కార్మికులను వీధులపాలు చేయటం అప్రజ స్వామ్యంఅని ,చట్ట వ్యతిరేకమని మేనేజ్మెంట్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏలూరుకి ఆనుకుని ఉన్న కొత్తూరు జూట్ మిల్లు ఏలూరు నగరనికి వ్యాపార కేంద్రంగా ఉండే ఈ మిల్లును మూసివేయటం సరైంది కాదని విమర్శించారు. కేవలం రియల్ ఎస్టేట్ లాభాలు రుచి మరిగిన యజమాన్యం కొత్తూరు మిల్లును కూడా అలా రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చుకునే విధంగా మిల్లు మూసివేతకు పాల్పడిందని మిల్లును మూసి వేయటం ద్వారా ప్రత్యక్షంగా 2500 మంది కార్మికులకు ఉపాధి కోల్పోయారు అన్నారు. ఇప్పటికే 2022, సంవత్సరంలో భారీ పరిశ్రమ మూసివేసినారు. ఇక మిగిలిన ఈ పరిశ్రమను కూడా మూసివేస్తే నగరం నిరుద్యోగులతో నిండిపోతుందని తెలియజేశారు. మేనేజ్మెంట్ వ్యవహార శైలిని వ్యతిరేకిస్తూ




ఈరోజు ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యాలయం నుండి ప్రదర్శనగా వెళ్లి కలెక్టరేట్ లేబర్ ఆఫీస్ ముందు ధర్నా చేపట్టటం జరిగినది. ఈ విషయాలపై ప్రభుత్వం అధికారులు తక్షణ చర్యలు తీసుకుని జూట్ మిల్ తెరిపించే విధంగా ప్రయత్నాలు చేయాలని డిమాండ్ చేసినారు. లేనిపక్షంలో కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి ఒక సమరశీల ఉద్యమాన్ని చేపడుతామని హెచ్చరించినారు. ఈ కార్యక్రమానికి నగర అధ్యక్ష కార్యదర్శులు కాకర్ల అప్పారావు యర్రా శ్రీనివాసరావు, ఘడసాల రాంబాబు,మంగం అప్పారావు, దూళ్ళ వీరి నాయుడు,క్రాంతి, నాగేశ్వరరావు,బాలాజీ, నాయుడు, నాని, భూషణం,పల్లి గంగరాజు, విజయ్, రమణ, అప్పారావు, జనార్ధన్, తిరుపతిరావు, నాగేశ్వరరావు, విజయ్, అన్నవరం, వీరభద్రం, వెంకట్రావు, సూరిబాబు పాల్గొన్నారు.

# ఛత్రియా నాయక్ ని పరామర్శించి , మీడియా తో మాట్లాడిన ఎం.ధారు నాయక్

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 10, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల, వెల్దుర్తి.పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న అచ్చమ్మ కుంట వాసి బాణావత్ చత్రియ నాయక్ ని పరామర్శించి అనంతరం మీడియాతో టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎం. ధారు నాయక్ మాట్లాడుతూ 9వ తేదీన రాత్రి 10 గంటలకు మరుసటి రోజు జరిగే సిద్ధం సభకు రావాలని వైసిపి నాయకులు ఇంటి మీద కొచ్చి గొడవపడ్డారు, దానితో చత్రియ నాయక్ నేను రాలేను మీరు ఏం చేశారని రావాలి అని ప్రశ్నించగా మమ్మల్ని ప్రశ్నిస్తావా అంటూ అచ్చమ్మ కుంట గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ రామవత్ సర్వన్ నాయక్ మరియు వాలంటీర్ రమేష్ నాయక్ ,నరేష్ నాయక్ ఎద్దుల బండి నాటు కర్ర తీసుకొని చత్రియా నాయక్ తల పగలగొట్టడం జరిగింది. ఇలాంటి దుర్మార్గాలు ఇంకా ప్రజలపై చేస్తూనే ఉన్నారు. ఈ దుర్మార్గాపు పనులకు ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సహకారంతోనే చేశారు. గత ఐదు రోజుల క్రితం రామకృష్ణారెడ్డి అచ్చమ్మ కుంట గ్రామానికి వచ్చి గ్రామంలో ఉన్నటువంటి వైసీపీ నాయకులను రెచ్చగొట్టి ప్రజలను అరాచకాలకు గురిచేయాలని, జరగబోయే ఎన్నికలకు గొడవ చేసి ప్రశాంత వాతావరణం లేకుండా అరాచకాలతో ఎన్నికలు నిర్వహించాలని చూస్తున్నారు. వీటిని ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకెళ్తామని వారిపై పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో మాచర్ల మండల టిడిపి అధ్యక్షులు వీరస్వామి



యాదవ్ గుండాల శ్రీను పసుపులేటి బ్రహ్మానాయుడు, బాలు నాయక్, రామ్ సింగ్ నాయక్, శ్రీను నాయక్, దేవులా నాయక్, శంకర్ నాయక్ ,చిన్న నాయక్ తదితరులు ఉన్నారు.

# సంక్షేమ పాలన వైఎస్ఆర్సిపి ప్రభుత్వంతోనే సాధ్యం

## రాజుగుంటలో అడుగడుగునా ప్రజానీరాజనం

చిట్వేలి జన సముద్రం ఏప్రిల్ 10 అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రాజు గుంట పంచాయతీ ఈశాన్య గ్రామమైన చింతలలికా నుండి ఎమ్మెల్యే కొరముట్ల ప్రచారాన్ని ప్రారంభించారు స్థానిక మండల నాయకులు చెవ్వు శ్రీనివాసులు రెడ్డి ఎల్వి మోహన్ రెడ్డి హాజరు కావడం జరిగింది చింతచిలికా గ్రామంలో ప్రతి గడపకు వెళ్లి ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టిన కార్యక్రమాలు వివరిస్తూ ఎంపీ మిథున్ రెడ్డి ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించాలని ఆయన కోరారు స్థానిక వైఎస్ఆర్సిపి నాయకుల పర్యవేక్షణలో ఎమ్మెల్యే కొరముట్లకు అఖండ స్వాగతం లభించింది ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజా బాంధవుడు ప్రజల పాలిట అనునిత్యం బాగుండాలని కోరుకునే నాయకుడు ఆపదలో ఆదుకుంటున్న ఆత్మ బంధువు రైతు భరోసా ప్రవేశపెట్టి రైతులకు సకాలంలో రుణాలు అందిస్తున్న వ్యక్తి ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టి ఎందరోకో ఆరోగ్య ప్రదాత పేదవారు చదువుకోవాలని ఆకాంక్షించి కుటుంబంలో ఒక్కరి కి అమ్మ ఒడి వేయించి విద్యా విధానాన్ని ప్రోత్సహిస్తున్న విద్యా దాత ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఓసీలలో కూడా పేదవారిని గుర్తించి వారందరికీ నేనున్నాను అని కాపు నేస్తమాతో మొదలుకొని వైఎస్ఆర్ చేయూత నుంచి ఈ బీసీ నేస్తం వరకు ప్రతి సంవత్సరం వారి అకౌంట్లో జమ చేసి లక్షాధికారులు చేస్తూ తను ఒక అన్నయ్యగా మామయ్య గా ప్రజలకు ఆరాధ్యుడైనాడు అలాంటి వ్యక్తిని 2024వ సంవత్సరంలో జరిగే ఎన్నికలలో ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు జగన్ జగన్ అంటూ రాజుగుంటలో ప్రజలు నినాదాలతో మారి మ్రోగిపోయింది ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ చెవు శ్రీనివాసరెడ్డి వైసీపీ



మండల సీనియర్ నాయకులు ఎల్వి మోహన్ రెడ్డి స్థానిక నాయకులు చిట్వేలు ఉప సర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి కోడూరు కాంగ్రెస్ నాయకులు సాయి కిషోర్ రెడ్డి అంబటి మురళి మలిశెట్టి వెంకటరమణ ఎన్ ఆర్ కిషోర్ కుమార్ మాదినేని కనకరాజా స్టేట్ డైరెక్టర్ గుంటి వేదవ్యాస్ యువ నాయకుడు భాస్కర్ రెడ్డి రాజు కుంట సచివాలయ కన్వీనర్ నాన బాల నారాయణ మాదినేని మల్లికార్జున పసల ప్రసాద్ మాదినేని కోదండరామయ్య పాల్గొన్నారు

# సీపిఐ పార్టీ ఆఫీసులో జరిగిన అగ్రిగోల్డ్ బాధితుల రౌండ్ టేబుల్ సమావేశం

**చనిపోయిన బాధిత కుటుంబాలకు 10లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి లేని పక్షంలో 40లక్షల ఓట్లు కోల్పోతారు.... ఏ.మారుతి వర ప్రసాద్,సీపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి .**

**ఇండియా కూటమి కే అగ్రిగోల్డ్ బాధితుల ఓట్లు.... కేతినేని అగస్టీన్, అసోసియేషన్ నాయకులు .**



జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 10, పల్నాడు జిల్లా , నర్సరావుపేట . అగ్రిగోల్డ్ కస్టమర్స్ %డ% ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పల్నాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నర్సరావుపేట లోని సీపిఐ పార్టీ ఆఫీసులో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ



నాయకులు మాట్లాడుతూ మిత్రులారా! గత 10 సంవత్సరాల నుండి అసోషియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అనేక ధర్నాలు, దీక్షలు చేసి, కొంత వరకు విజయం సాధించిన విషయం తెలిసిందే. కానీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రివర్యులు జగన్ మోహన్ రెడ్డి మన దీక్షా శిబిరానికి వచ్చి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు మేనిఫెస్టో లో పెట్టాలని తెలియజేస్తూ 10.04. 2024 బుధవారం నరసరావుపేట సీపిఐ పార్టీ కార్యాలయంలో అగ్రిగోల్డ్ బాధితుల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించటం జరిగింది అన్నారు. అగ్రిగోల్డ్ బాధితులకు వెంటనే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో 40లక్షల ఓట్లు కోల్పోతారన్నారు.ఈ సమావేశంలో మరణించిన అగ్రిగోల్డ్ బాధిత కుటుంబ సభ్యుల చేత హామీలు అమలు చేయని, సి.యం.జగన్ మోహన్ రెడ్డి కి కొరియర్ ద్వారా పువ్వులు పంపించడం జరిగింది. ఈ సమావేశంలో సీపిఐ పల్నాడుజిల్లా కు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అగ్రిగోల్డ్ ఏజెంట్లు, కస్టమర్స్ పాల్గొన్నారు.

# టిడిపిలో చేరిన దుర్గి సొసైటీ ప్రెసిడెంట్ కటకం రామారావు

కాకతీయ న్యూస్, ఏప్రిల్10, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల, దుర్గి.

దుర్గి మండల సొసైటీ ప్రెసిడెంట్ వైసిపి పార్టీ నేత కటకం రామారావు ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. పట్టణంలోని నరిశెట్టి కళ్యాణమండపంలో ఉమ్మడి ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మానంద రెడ్డి సమక్షంలో వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వీరితోపాటు నరమాలపాడు గ్రామానికి చెందిన 10 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి.







# ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్న జూలకంటి


## జూలకంటికి అడుగడుగునా నీరాజనాలు పలికిన కారంపూడి పట్టణ ప్రజలు

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 10, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా కారంపూడిలో ఎన్డీయే కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు. మంగళవారం కారంపూడి పట్టణంలోనే అంకాలమ్మ తల్లి దేవాలయంలో జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ముందుగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జూలకంటి బ్రహ్మానంద రెడ్డి అంకాలమ్మ దేవాలయం సెంటర్ నుండి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు . జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రతి ఇంటికి వెళ్లి ఎన్డీఏ కూటమి ప్రవేశపెట్టిన ఆరు పథకాలను స్వయంగా ఆయన వివరించారు. అందులో భాగంగా ఆర్యవైశ్య నాయకులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి అడుగడుగునా నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా జూలకంటి బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిలో మాచర్ల నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా జూలకంటి బ్రహ్మానంద రెడ్డి అనే నేను పోటీ చేస్తున్నాను. కాబట్టి ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుపై ఓటు వేసి తమను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# సమిష్టిగా కష్టపడితే కూటమిదే గెలుపు

జనసముద్రం న్యూస్, కోయ్యాలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్, ఏప్రియల్ 10,ఏలూరు జిల్లా, కొయ్యాలగూడెం మండలం, కొయ్యలగూడెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు నిర్మలా కిషోర్ గారిని వారి నివాసంలోమర్యాద పూర్వకంగా కలిసిన పోలవరం నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ చిర్రి బాలరాజు,బీజేపీ -టీడీపీ-జనసేన కూటమి గెలుపు కోసం మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కష్టపడి పని చేయాల్సిన అవసరంపై నేతలు చర్చించారు. రాబోయే 30 రోజులపాటు 3 పార్టీల శ్రేణులు ఒక్కటిగా శ్రమిస్తే పోలవరం అసెంబ్లీ స్థానంలో లో జనసేన అభ్యర్థి చిర్రి బాలరాజు,ఏలూరు లోక్ సభ స్థానంలో టీడీపీ అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్ సులువుగా గెలుస్తారని నేతలు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో భాజపా నాయకులు బొమ్మ బాబు, కోయ్యాలగూడెం ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ వీరవరపు.నివాస్, బాలం.నరేశ్, కాకి.ధర్మేంద్కొయ్యలగూడెం మండల అధ్యక్షులు తోట రవి, పట్టణ అధ్యక్షులు మాదేపల్లి. శ్రీనివాస్, సీనియర్ నాయకులు దుగ్గిన.శ్రీను, గోలిశెట్టి. శ్రీనివాస్,చెప్పుల.మధు, చవ్వ. రాము, మెడిన. కన్నయ్య, మందపాటి. రామకృష్ణ, ఆమెన్.రాజు,నక్క. బాబీ, వామిశెట్టి. మధు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీ ప్రచార రథంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా

## పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు వైస్ ఎంపీపీ కర్ణ అమర సైదారావు

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 10, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల, రెంటచింతల.నరసరావుపేట పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి ప్రస్తుత పార్లమెంట్ సభ్యులు లావు కృష్ణదేవరాయలు ప్రచార నిమిత్తం ఏర్పాటు చేసుకున్న ప్రచార రథం రెంటచింతల మండలం మంచికల్లు గ్రామంలో ప్రచార కార్యక్రమంలో ఉండగా వైసీపీ రౌడీ మూకలు దాడి చేయటాన్ని తీవ్రంగా ఖండించారు. పల్నాడు ప్రాంతంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రచారాన్ని జరుపుకోలేని పరిస్థితులను కల్పిస్తున్న వైసిపి అరాచకాలను ఖండిస్తున్నాము. మాచర్ల నియోజకవర్గంలో ప్రస్తుత శాసనసభ్యులు మరియు అధికార పార్టీ నాయకులు ఉమ్మడి పార్టీ నాయకులను మరియు ప్రజలను భయానకమైన పరిస్థితులను సృష్టించి దౌర్జన్యంగా ఎన్నికలు జరపాలని చూస్తున్నారు. పల్నాడు జిల్లా ఎన్నికల అబ్జర్వర్ మాచర్ల నియోజకవర్గంలోని పరిస్థితులను గమనించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవటానికి ప్రజలందరూ వారి ఓటు హక్కును వినియోగించుకునే లాగా చూడాలని తెలియజేశారు.

## టైటల్::గుడ్లవల్లేరు మండలంలో టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము

## పర్యటన - కౌతవరం గ్రామంలో బ్రహ్మరథం పడుతూ రాముకు అపూర్వ స్వాగతం పలికిన ప్రజానీకం





జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఏప్రిల్.10. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ ,మండల టిడిపి అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరిలతో కలిసి గుడ్లవల్లేరు గ్రామంలో బాబు ష్యురిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించిన రాము.కౌతవరం సెంటర్లో క్రేన్ గజమాలతో రాముకు వినూత్నంగా స్వాగతం పలికిన టిడిపి నేతలు.ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగితె లుసుకుంటూ, ప్రజా మేనిఫెస్టోలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలంటూ ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్న రాము. గ్రామంలో ఏ వీధికి వెళ్ళిన త్రాగునీటి సమస్యలను రాము దృష్టికి తీసుకువస్తున్న ప్రజానీకం. గ్రామంలోని హెడ్ వాటర్ వర్క్స్, అధ్వానంగా ఉన్న ఫిల్టర్ బెడ్ లను పరిశీలించిన రాము. కౌతవరంలో త్రాగునీటి సమస్యలపై సెల్ఫీ ఛాలెంజ్ చేసిన రాముపాలకులకు ప్రజల నీటి కష్టాలు కనిపించకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేసిన రాము. వీధి వీధినా మహిళా సోదరీమణులు మంగళహారతులతో రాముకు స్వాగతం పలుకగా, పూలమాలలు వేస్తూ తమ అభిమానాన్ని చాటుకుంటున్న గ్రామస్తులు.దేవాలయాల్లో పూజలు,చర్చిల్లో ప్రార్థనలు నిర్వహించిన రాము. అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి, పార్టీ శ్రేణులతో కలిసి జోహార్ అంబేద్కర్ అంటూ నినాదాలు చేసిన రాము. రాము – కూటమి పార్టీల నేతలను తమ ఇళ్ళలోకి ఆహ్వానిస్తూ వివిధ రూపాల్లో సత్కరిస్తూ, ఆత్మీయ ఆతిథ్యం ఇస్తున్న గ్రామ పెద్దలు, అభిమానులు.చిన్న పెద్ద అనే తేడా లేకుండా – బాలుడు నుండి పండు ముసలి వరకు ప్రతి ఒక్కరితో బాగున్నారా అని పలకరిస్తూ ఆప్యాయంగా మాట్లాడుతున్న రాముటపాసులు కాలుస్తూ జై చంద్రబాబు, జై జై రాము అంటూ నినాదాలు చేస్తూ సందడి చేస్తున్న యువత.వెనిగండ్ల రాము పాయింట్స్టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి ప్రాధాన్యతగా నియోజకవర్గంలో త్రాగునీటి సమస్యలు పరిష్కరిస్తాను. గత కొన్ని రోజులుగా గుడ్లవల్లేరు మండలంలో పర్యటిస్తున్న తనపై ప్రజల ఆదరణ, మద్దతు చూస్తుంటే వైసీపీ పని అయిపోయిందని స్పష్టంగా అర్థమవుతుంది. నియోజకవర్గంలోని గ్రామాల్లో టీడీపీ హయాంలో వేసిన రోడ్లే నేటికి దర్శనమిస్తున్నాయి, రాజకీయ మేధావి అని చెప్పుకున్న ఎమ్మెల్యే ఒక్క రోడ్డు కూడా నిర్మించలేకపోయారు.నాలుగేళ్ల పది నెలల కాలంలో బూతులు తిట్టడం, మాయమాటలు చెప్పడం తప్ప – కనీసం ప్రజల తాగునీటి సమస్యలు పరిష్కరించలేని స్థితిలో గుడివాడ ఎమ్మెల్యే ఉన్నాడు. సమస్యలు అడుగుతున్న, ప్రజలను తప్పించుకు తిరగడంతోనే ఎమ్మెల్యే ప్రచారం సరిపోతుంది. ప్రజలకు వాగ్దానం చేస్తున్నాను, కూటమి ప్రభుత్వంలో మొదటి దశలోనే మౌలిక వసతుల సమస్యలను పరిష్కరిస్తాను. నాకు రాజకీయాలు ముఖ్యం కాదు ప్రజలకు మంచి చేయడానికే ప్రాధాన్యత ఇస్తాను. మన గుడివాడ అభివృద్ధి, భావితరాల భవిష్యత్తుకు ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా నన్ను, గ్లాసు గుర్తుకు ఓటు వేసి ఎంపీగా వల్లభనేని బాలశౌరిలను గెలిపించాలని శిరస్సు వంచి విజ్ఞప్తి చేస్తున్నాను.రాము పర్యటనలో మాజీ జడ్పీ వైస్ ఛైర్మన్ సాయన పుష్పావతి, బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, డాక్టర్ సి.ఎల్ వెంకట్రావు , టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొడాలి రామరాజు, కౌతవరం గ్రామ టిడిపి నాయకులు వల్లభనేని బాబురావు ,వడ్లమూడి దేశపతి ,వడ్లమూడి యుగందర్ ,మల్లీపెద్ది సుబ్రహ్మణ్యం,తూము పద్మజ,తూము చలమయ్య, సమ్మెట నాగయ్య,మత్తి నాగన్న, ఈడే కృష్ణారావు, చిట్టిబొమ్మ రాజు,అమలేశ్వర రావు, కంచర్ల ప్రకాష్, మద్దాల జోజి,ఈద వెంకటేశ్వరరావు,ఈడుపుగంటి పిచ్చేశ్వరరావు,కల్లేపల్లి సుగుణ శేఖర్,చాపరాల రాజా,నాని,మేక అమలేశ్వర రావు, గ్రామ జనసేన పార్టీ నాయకులు తూము వెంకటరత్నం, చందన వెంకటరాజు ,అడపా బాబి,మాదాసు శ్రీనివాసరావు, తటకం వెంకటేష్,శీతల ప్రకాష్ కుమార్,మండల టిడిపి నాయకులు అడుసుమిల్లి చిట్టిబాబు,. శివప్రసాద్,బొప్పన శివప్రసాద్, చాపరాల బాలాజీ,పొట్లూరు రవి,వల్లభనేని సుబ్బారావు చౌదరి,చాపరాల రాజా,సురగాని ప్రసాద్,కాగిత నరేంద్ర, వీరమాచినేని రత్నాకర్ ,ఈడే మోహన్,లింగం చిట్టిబాబు,పామర్తి కన్య భాస్కరరావు,మేక శ్రీనివాసరావు,అడుసుమిల్లి రాము ,బర్రా మధుసూదన్ రావు, బుర్ర ప్రసాద్,ఆకుల శివయ్య,దేవిశెట్టి రామకృష్ణ, ప్రసాద్,సమ్మెట సాంబయ్య, పెన్నేరు రమేష్, కాటూరు గంటయ్య,,తెల్లాకుల నాగలక్ష్మి,దివ్య చౌదరి,మన్యం పద్మావతి,ఈడే కృష్ణ,గుత్తికొండ బోస్ ,దారా సత్యనారాయణ,అందువల్ల ఏసుపాదం,సొంటి కోటయ్య, అడుసుమిల్లి వెంకటరత్నం (బాబాయ్),గుడివాడ జోన్స్, మన్యం నరసింహారావు, పాలేటి ఆంజనేయులు ,మద్దికూరి ప్రభాకర్,మన్యం నరసింహారావు,కొసరాజు ఉపేంద్ర,కాగిత హరికృష్ణ,కంచనపల్లి సుబ్బారావు ,బెజవాడ రాంబాబు ,చెరుకు మహేష్, మాదాసు ప్రసాద్, అట్లూరి స్వరూప్ ,బుర్ర నాగేశ్వరరావు, బుర్ర ధనుకోటి ,పెద్ది బోయిన రాజు ,నందమూరి రాజశేఖర్ రావు,అబ్దుల్ కరీం ,వాసే విజయ్ కుమార్, బెజవాడ వెంకయ్య. జనసేన పార్టీ నాయకులు పేర్ని జగన్,తోట చిన్నారి,కుప్పినేని శేషవేణి, శనక్కాయల జనార్దన్ రావు, కొదమల గంగాధర్,పేర్ని ప్రమీల రాణి,బుల్ల కింగ్ ,ఇమ్మిడిశెట్టి భాను.గుడివాడ నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు, తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ,టీడీపీ జనసేన అనుబంధ విభాగాల నేతలు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



## వాటర్ ఎయిడ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు

జనసముద్రంన్యూస్, ఏప్రిల్10, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం. మండల పరిధిలోని రచ్చమల్లపాడు గ్రామంలో వాటర్ ఎయిడ్ ఇండియా ఆధ్వర్యంలో నీటి వినియోగదారుల సంఘాల సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ముందు మంచి నీటి ట్యాంకు పని తీరును బ్లాక్ కోఆర్డినేటర్ మాడెబోయిన గురు ప్రసాద్, సి ఫ్ రవి వర్మలు పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గురు ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. వినియోగించిన నీటిని, వాననీటిని ఎక్కడికక్కడ భూమి లోపలకి ఇంకేలా చేయాలని తెలిపారు. గత పది సంవత్సరాల నుండి భూగర్భ జల మట్టం తగ్గుతుందని, భూగర్భ జల మట్టం తగ్గకుండా ఉండటానికి ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు పొలాల్లో ఇంటి దగ్గర ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఇప్పటికే ఈ గ్రామంలో ఐదు వాన నీటి పరిరక్షణ నిర్మాణలను నిర్మించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో నీటి సంఘాల సభ్యులు చిన్న కోటయ్య, కనకాంబరం, ప్రకాష్, వెంకయ్య ,రోజా, దాసు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## పేదలకు అన్నదానంతో మద్దాల దంపతులు పెళ్ళి రోజు వేడుకలు

గోకవరం. జన సముద్రం న్యూస్ . ఏప్రిల్ 10, పెళ్ళి రోజును ఆడంబరాలకు పోకుండా ఆ ఖర్చుతో పేదల ఆకలి తీర్చి వారి కళ్ళల్లో ఆనందం చూసారు మద్దాల దంపతులు . మండల కేంద్రమైన గోకవరం గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు మద్దాల లక్ష్మణరావు అనంతలక్ష్మి దంపతులు పెళ్లిరోజు వేడుకల్లో భాగంగా బుధవారం ఎటువంటి హంగు ఆర్భాటాలు లేకుండా పేదలకు అన్నదానం చేశారు. వేడుకల పేరుతో డబ్బులు వృధా చేయకుండా యాచకులకు, పేదలకు అన్నదాన ప్యాకెట్లను పంపిణీ చేశారు. సీనియర్ రిపోర్టర్స్ గా గుర్తింపు తెచ్చుకున్న మద్దాల బ్రదర్స్ ఏ పని చేసిన పలువురుకు ఆదర్శంగా ఉంటుందని అందుకు పెళ్లిరోజు వేడుకల్లో భాగంగా పేదలకు అన్నదానం చేయడమే ఇందుకు నిదర్శనం అని పలువురు ప్రజాప్రతినిధులు, పాత్రికేయ సోదరులు పేర్కొన్నారు.

## నూతన వ్యాపారాన్ని ప్రారంభోత్సవం చేసిన హీరో శివాజీ



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఏప్రిల్.10.గుడివాడ గౌరీ శంకరపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన సాయి శ్రీనివాస ఏజెన్సీ ఎలక్ట్రికల్ ప్లంబింగ్ సానిటరీ మరియు బిల్డింగ్ మెటీరియల్స్ షో రూమ్ ను ప్రముఖ హీరో శివాజీ ప్రారంభించారు. పేరోదిన కంపెనీల మెటీరియల్స్ ను సరసమైన ధరలకు అందిస్తున్న సాయి శ్రీనివాస ఏజెన్సీ నీ గుడివాడ పట్టణ ప్రజలు ఆదరించాలని హీరో శివాజీ విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి షో రూమ్ ను ప్రారంభించిన శివాజీని షోరూం నిర్వాహకులు తుమ్మల సాయి శ్రీనివాస్ చౌదరి ఘనంగా సత్కరించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న గుడివాడ పట్టణంలో సాయి శ్రీనివాస ఏజెన్సీ మరో బ్రాంచ్ నీ ఏర్పాటుచేసి సరసమైన ధరలకు బిల్డింగ్ మెటీరియల్స్ ను అందించడం అభినందనీయమని హీరో శివాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి వెనిగంట్ల రాము, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, ప్రముఖ వైద్యులు మాగంటి శ్రీనివాస్ మరియు పలువురు పట్టణ ప్రముఖులు వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

## ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన

### దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్



జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్ :10దేవరకొండ నియోజకవర్గం లోని ముస్లిం మైనార్టీ సోదరసో దరీమణులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియ జేస్తూముస్లిం మైనార్టీ సోదర సోదరీమణులు ఆనందాల మధ్యన రంజాన్ వేడుకలు జరుపుకోవాలని దేవర కొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఆకాంక్షించారు. ముస్లిం మైనార్టీ సోదరులు అత్యంత పవిత్రంగా, భక్తి ఉపవాసాలతో జరుపుకునే పెద్ద పండుగ రంజాన్ పండుగ అని తెలియజేశారు. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు అల్లాను వేడుకుంటూ నెల రోజుల పాటు పవిత్రమైన ఉపవాస దీక్షలు నిర్వహించి, నేడు జరుపుకునే పండగ వారి కుటుంబాలలో ఆనందాలను విరజల్లాలని తెలియజేశారు. సోదర భావంతో హిందూ–ముస్లిం భాయ్ భాయ్ అనే లౌకికవాద తత్వాన్ని కాంగ్రెస్ పార్టీ విడనాడ లేదని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో అన్ని మతాలను, కులాలను సమానంగా చూడడమే కాంగ్రెస్ పార్టీ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ముస్లిం సోదరుల పండగలకు హిందూ సోదరుల పండుగలకు హిందూ – ముస్లీంలు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఒకరి పండగల్లో మరొకరు కలిసి చేసుకునే సాంప్రదాయం దేవరకొండ నియోజకవర్గంలో ఉందని,ఈ సాంప్రదాయం దేవరకొండ ప్రాంత ప్రజలందరికీ గర్వకా రణమని తెలియజేశారు.

## ధినిర్వహణలో అలసత్యం ఊహించవద్దు. జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంత్ వెల్లడి



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 10 10.04.2024 వ తేది నాడు రానున్న సార్వత్రిక ఎన్నికలు – 2024 నిర్వహణ కొరకు మణుగూరు గ్రామంలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లను పరిశీలన చేసి ఎన్నికల నిర్వహణ కొరకు ఉన్న సదుపాయాలను గురించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన జిల్లా ఎస్పీ శ్రీమతి డి మేరీ ప్రశాంతి ఐపీఎస్ వారులి కైకలూరు మార్కెట్ యార్డు లో ఏర్పాటు చేస్తున్న కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూములను జిల్లా ఎస్పీ శ్రీమతి డి మేరీ ప్రశాంతి, ఐపియస్ గారు ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ క్రమంలో ఈ.వి.ఎమ్,ఇతర అనుబంధ యూనిట్లు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ వద్ద కట్టుదిట్టమైన భద్రతతో పాటు, 24/7 గంటలు కాస్టింగ్ జరిగేలా సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేసి రక్షణ చర్యలు తీసుకోవాలని ఎస్పీ గారు అధికారులకు తగిన సూచనలు సలహాలు మరియు ఆదేశాలు ఇచ్చినారు.జిల్లా ఎస్పి శ్రీమాతి డి మేరీ ప్రశాంతి ఐపియస్ వారు పోలీసు బందోబస్తు పరంగా అన్ని విధాల భద్రతా చర్యలు తీసుకోవడం,కౌంటింగ్ కేంద్రానికి వచ్చే వాహనాలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పటిష్ఠమైన బందోబస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం కైకలూరు టౌన్ మరియు కైకలూరు రూరల్ అధికారులతో జిల్లా ఎస్పీ గారు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణ వరకు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి అధికారులతో సమావేశం నిర్వహించినారుజిల్లా ఎస్పీ గారితో పాటు డిఎస్పి ఈ శ్రీనివాసులు గారు, ఎస్బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వరరావు గారు,కైకలూరు టౌన్ ఇన్స్పెక్టర్ ఆకుల రఘు గారు, కైకలూరు రూరల్ సీఐ బి కృష్ణ కుమార్ గారు మండవల్లి ఎస్ఐ రామచంద్ర రావు గారు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీమతి డి మేరీ ప్రశాంతి ఐపీఎస్ వారు మాదేపల్లి గ్రామంలో ఏర్పాటు చేయబడిన చెక్పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి తగిన సూచనలు మరియు సలహాలను ఇచ్చినారు.వాహన తనిఖీలు నిర్వహించే సమయాలలో వాహనదారులకు ఇబ్బందులు లేకుండా వారితో మర్యాదపూర్వకంగా నడుచుకుంటూ విధి నిర్వహణ చేయాలని,విధి నిర్వహణలో అలసత్వం వహించరాదని చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులకు ఆదేశాలు ఇచ్చినారు.



## ఐక్యత ప్రెస్ క్లబ్ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జారే

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జన సముద్రం న్యూస్. అశ్వరావుపేట మండలం తెలుగు సంవత్సరాది ఉగాది సందర్భంగా ఐక్యత ప్రెస్ క్లబ్ నూతన క్యాలెండర్ను అశ్వరావుపేట నియోజకవర్గం గండుగులపల్లి గ్రామం ఎమ్మెల్యే జరే ఆదినారాయణ నివాసంలో ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీడియా అంటే ప్రజలకు ప్రభుత్వం వారధిలా గా ప్రజలు సమస్యలు లోటుపాట్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు ఎంతో సహాయం చేస్తున్నారని అని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే ను ప్రెస్ క్లబ్ సభ్యులు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమాలో ఐక్యత ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులు జుజ్జారపు రాంబాబు, ప్రధాన కార్యదర్శి కూన చెన్నారావు ,గౌరవ అధ్యక్షుడు గాలి రాఘవేంద్ర ,కోశాధికారి నార్లపాటి సోమేశ్వరరావు ,ఉపాధ్యక్షుడు దాది చంటి, సహాయ కార్యదర్శి నార్లపాటి సుబ్బారావు, కార్యవర్గ సభ్యులు జనసముద్రం న్యూస్.రిపోర్టర్ చిన్నంశెట్టి వెంకట నాగబాబు , గోళ్ళ నవీన్, కుర్సం రవి, శివ శంకర్, కూన దుర్గారావు , హరి బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక దామెర ఫకీర్ షావలి అధిక సంఖ్యలో హాజరవుతున్న హిందువులు తరతరాలుగా ఆచరిస్తున్న సాంప్రదాయము



ఎల్కతుర్తి ఏప్రిల్ 9 జన సముద్రం న్యూస్ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామంలో ఫకీర్ షావలి జాతర ప్రతి ఏటా ఉగాది పండుగ రోజు ఘనంగా నిర్వహిస్తారు గ్రామంలోని గుట్టపై వెలసిన ఫకీర్ షావలినీ స్మరిస్తూ ప్రతి ఉగాది రోజున హిందూ ముస్లింలు కలసి ఉరుసు జాతర ఘనంగా నిర్వహిస్తారు దాదాపు 150 ఏళ్ల క్రితం నిజాం పాలకులు ఈ ప్రాంతాన్ని పాలిస్తున్న కాలంలో ప్రస్తుత వరంగల్ జిల్లా ఆత్మకూర్ వద్ద సైనిక పటాలాన్ని ఏర్పాటు చేశారు ఈ క్యాంపులో సయ్యద్ హజరత్ ఫకీర్ షావలి అనే యునాని వైద్యుడు ఉండేవారు ఆయన ఎక్కడ పని చేసినా సమీప ప్రాంతాలను సందర్శించి పేద రోగులకు చికిత్స చేయడము అలవాటు ఈ క్రమంలో ఓసారి అప్పటికి దామెరతో పాటు చుట్టూ ఉన్న గ్రామాల్లో గత్తర కలరా ప్లేగు లాంటి వ్యాధులు వ్యాపించడం వల్ల నిత్యం పదుల సంఖ్యలో జనాలు మరణిస్తుండేవారు ఈ పరిస్థితి చూసి చలించిన ఆయన ప్రజల ఆరోగ్యవంతులయ్యే వరకు దామెర పరిసర ప్రాంతాలలోనే ఉండాలని నిర్ణయించుకున్నాడు ఫకీర్ తన సొమ్మును సైతం పేద ప్రజల కోసం వెచ్చించాడు ఈ చర్యలతో ఫకీర్ ప్రజల గుండెల్లో దైవమై నిలిచాడు వయసు మీద పడడంతో ఫకీర్ అతి వృద్ధాప్య దశకు చేరుకున్నాడు ఫకీర్ గ్రామ పెద్దలను పిలిచి తాను ఉగాది పర్వదినాన మరణిస్తానని నా శవాన్ని మంచంపై వేసుకొని ఇస్లాం మతాచారం ప్రకారం అంతక్రియలు నిర్వహిస్తే చాలని చెప్పారు దీంతో ముస్లిం సాంప్రదాయం తెలియని గ్రామస్తులు ఇతర ప్రాంతం నుంచి లాల్ మహమ్మద్ అనే ముజావర్ ఇస్లాం సంప్రదాయాలు తెలిసిన వ్యక్తిని తీసుకొచ్చారు ప్రస్తుతం గ్రామంలో ఉన్న ముస్లింలంతా ముజావర్ సంబంధీకులే కావడం విశేషం ఫకీర్ మరణం తర్వాత మంచంపై మృతదేహాన్ని స్మశానానికి తీసుకువెళ్లేసరికి మంచములోని శవం అదృశ్యమైందని అదే రోజు రాత్రి కొందరికి ఫకీర్ కలలో తాను ఎక్కడికి పోలేదని గ్రామ సమీపంలోని రాతి పుట్టపైనే ఉన్నానని చెప్పాడట మర్నాడు గ్రామస్తులంతా పుట్టపైకి వెళ్లి చూసేసరికి ఫకీర్ సమాధి సాక్షాత్కరించిందంట అప్పటినుంచి క్రమం తప్పకుండా ప్రతి ఏటా ఉగాది పండుగ రోజు ఫకీర్ షావలి జాతర నిర్వహిస్తూ ఉన్నారు ఫకీర షావలిని దర్శించుకుంటే దీర్ఘకాలిక రోగాలు నయం అవడంతో పాటు సంతానము లేని వారికి పిల్లలు పుడతారని భక్తుల నమ్మకం కష్టమైనప్పటికీ వయోభేదం లేకుండా గుట్ట పైకెక్కి ఫకీర్ షావలి సమాధిని దర్శించుకుంటారు ఉట్ట పైకి వెళ్ళిన తర్వాత వేసవిలో సైతం చల్లని గాలులు వీచడము విశేషం ఎల్కతుర్తి మండలముతో పాటు హుజురాబాద్ ధర్మసాగర్ అసన్పర్తి హనుమకొండ మండలాల నుంచి 20వేల మంది భక్తులు వస్తారు ఎల్కతుర్తి మండల కేంద్రం నుంచి జాతర జరిగే దామెర గ్రామం మూడు కిలోమీటర్ల దూరంలోనే ఉంటుంది కరీంనగర్ వరంగల్ సిద్దిపేట లను కలిపే ప్రధాన రహదారులపైనే ఎల్కతుర్తి ఉంటుంది ఇక్కడ దిగి ఆటోలో దామెరకు చేరుకోవచ్చు వరంగల్ జిల్లా ధర్మసాగరం నుంచి కూడా రవాణా మార్గం ఉంది

# కాంగ్రెస్ పార్టీతోనే ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీలకు, పేదలకు, రైతులకు న్యాయం

**అన్ని రంగాల్లో జనాభా ధమాషాన వాటా అని స్పష్టం చేసిన కాంగ్రెస్ అగ్రనేత**

**ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ మరియు పేదలు, రైతులు అందరు కాంగ్రెస్ పార్టీతోనే కలిసి నడవాలి : యేకుల సురేష్. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు**

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్ :10తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాదులోని తుక్కుగూడ రాజీవ్ ప్రాంగణంలో ఏప్రిల్ 6న కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన జనజాతర మహాసభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రసంగం ద్వారా కాంగ్రెస్ పార్టీ దేశంలోని ప్రజలందరికీ ఏ విధమైనటువంటి న్యాయం చేస్తుందో స్పష్టం చేశారని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు తెలిపారు. ఆ సభలో రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ దేశంలో 50 శాతం మంది ఓబీసీలు, 15 శాతం దళితులు, 8 శాతం ఆదివాసీలు, 15 శాతం మైనార్టీలు, 5 శాతం మంది పేదలు ఉన్నారు. వీరంతా కలిపి 90 శాతానికి పైనే. దేశంలోని టాప్ 200 సంస్థల యజమానుల్లో దళితులు, ఆదివాసీలు, మైనార్టీలు కనిపించరు. దేశ పరిపాలన కేవలం 90 మంది ఐఏఎస్ అధికారుల గుప్పిట్లో ఉంది. ఓబీసీల జనాభా 50 శాతం ఉంటే. ఆ 90 మంది ఐఏఎస్ లో ఓబీసీలు ముగ్గురు మాత్రమే అంటే ఐదు శాతమే ఉన్నారు. ఆదివాసీ ఐఏఎస్ ఒకరు, దళిత ఐఏఎస్ లు ముగ్గురు ఉన్నారు. బడ్జెట్ పరంగా చూసినా రూ.100 ఖర్చులో రూ.6 ఖర్చు మాత్రమే ఎస్సీ, ఎస్టీ, బీసీ అధికారుల అజమాయిషీలో జరుగుతోంది. దేశ పరిపాలనలో 90 శాతం మంది భాగస్వాములుగా లేరని తెలిపారు. కావున కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దేశవ్యాప్తంగా కులగణన చేపడతాం తద్వారా దేశ పరిపాలనలో ఎవరి వాటా వారికీ జనాభా దమాషా కల్పిస్తామన్నారు. ఆ విదంగా అన్ని రంగాలలో యువత, మహిళలు, రైతులు, కార్మికులు, ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలకు న్యాయం చేస్తామని ఆ విధంగానే జాతీయ కాంగ్రెస్ పార్టీ 5 ముఖ్య న్యాయంలతో మేనిఫెస్టో రూపొందించామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలిపారని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు యేకుల సురేష్ అన్నారు. అదేవిదంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన సామాజిక న్యాయం, యువ



న్యాయం, రైతు న్యాయం,మహిళా న్యాయం, కార్మిక న్యాయం ఈ 5 న్యాయాలుఆర్థిక, సామజిక అభివృద్ధిని సాధించేందుకు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను బలోపేతం చేసేందుకు, రైతులను, మహిళలను మరియు యువతను ప్రోత్సహించి వారి నైపుణ్యాలకు మెరుగులుదిద్ది భారత దేశాన్ని అన్ని రంగాలలో దృఢంగా చేసేందుకు తోడ్పడతాయని కావున యువత, పేదలు, రైతులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రజలు అంతా వారికి న్యాయం చేసేందుకు సిద్ధంగా ఉన్న కాంగ్రెస్ పార్టీని ఆదరించి రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించి దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు యేకుల సురేష్ పిలుపునిచ్చారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న తంగళ్ళపల్లి రమేష్

ఎల్కతుర్తి ఏప్రిల్ 10 జన సముద్రం న్యూస్ ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామంలో ఇటీవలే మరణించిన గడ్డం రాజమౌళి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి గడ్డం రాజమౌళి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించిన తంగళ్ళపల్లి రమేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవుడిచ్చిన అనుగ్రహంతో నిరుపేదలకు సేవ చేయాలనే లక్ష్యంతో మండలంలో ఉండే నిరుపేద కుటుంబాలకు ఉడత భక్తి సాయంగా బియ్యం వాటితో పాటుగా ఆర్థిక సహాయంతో కూడిన సేవ కార్యక్రమాలు చేపడుతున్నానని ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎల్లప్పుడూ నిరంతరం ఎల్కతుర్తి మండలంలో ఏ మూలన ఉన్నటువంటి పేదవాడికి అయినా చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఈ సందర్భంగా తెలియజేశారు అనంతరం గడ్డం రాజమౌళి కుటుంబానికి 50 కిలోల బియ్యంతో పాటు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశామని తెలిపారు ఈ కార్యక్రమంలో గొలిపెల్లి సంపత్ దండేపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు.గడ్డం విష్ణువర్ధన్.సీనియర్ నాయవాది హన్మకొండ కోర్ట్.పప్పుల గంగాధర్. ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ నాయకులు.కట్కూరి శ్రీనివాస్. దండేపల్లి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి. కాంగ్రెస్ సీనియర్ నాయకులు కటుకూరి బాబు కట్కూరి రవి జజాల మొగిలి పానుగంటి బొందిరెడ్డి గొట్టే శంకరనారాయణ పాల్గొన్నారు



# హోమియోపతి దినోత్సవ కార్యక్రమం జిల్లా కేంద్రంలోని అడ్వకేట్స్ కాలనీలో

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 10వ్యాధి మూలాన్ని గుర్తించేది హోమియోపతి వైద్య0, సూక్ష్మమైన హోమియోపతి గులిక తో అనితర సాధ్యమైన వ్యాధులు నయం హోమియోపతి వైద్య ప్రదాత 269 వ జయంతి నీ పురస్కరించుకొని "ప్రపంచ హోమియోపతి దినోత్సవంమున్సిపల్ కార్మికులకు ఉచిత వైద్య శిబిరం మరియు టీ -షర్ట్స్ పంపిణీ హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ సూక్ష్మమైన హోమియోపతి గులికతో అనితర సాధ్యమైన వ్యాధులను నయం చేయవచ్చునని, ప్రపంచంలో అతి తక్కువ ఖర్చుతో వ్యాధుల నుండి శాశ్వతమైన పరిష్కారం చూపించే హోమియోపతి వైద్యాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని హోమియోపతి మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. బుధవారం నాడు జిల్లా కేంద్రం లో హోమియోపతి వైద్య ప్రదాత: డాక్టర్ శామ్యూల్ హానిమన్ 269 వ జయంతి ని పురస్కరించుకొని ప్రపంచ హోమియోపతి దినోత్సవ0 సందర్భంగా హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 158 దేశాల్లో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో హోమియోపతి విద్యను అభ్యసిస్తున్నారని, భారతదేశంలో సుమారు 150 వైద్య కళాశాలలు, 40 పీజీ వైద్య కళాశాలలు ఉండటమే కాకుండా, సుమారు మూడు లక్షల మంది సుశిక్షితులైన హోమియోపతి వైద్యులు భారతదేశంలో హోమియోపతి వైద్య సేవలు అందిస్తున్నారని, ప్రపంచ హోమియోపతి దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు




వేసి ఘనంగా నివాళులర్పించి, మున్సిపల్ కార్మికులకు ఉచితంగా హోమియోపతి మందులను మరియు టీ- షర్ట్స్ ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఎన్.ఎస్.ఎస్. అధికారి కూతురు సత్యనారాయణ, అరవింద ఎడ్యుకేషన్ సొసైటీ అధినేత చంద్రదేవ్, సమాజ సేవకులు దైద వెంకన్న, బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు రామచంద్రరావు, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ, సుంకర సంపత్ కుమార్, బేతి సతీష్, యాకూభీ, రాజేందర్, సునీల్, భారతి, జ్యోతి, మున్సిపల్ కార్మికులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంపై సీఎం రేవంత్ సమీక్ష

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.10,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.హైదరాబాదులోని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నివాసంలో చర్చించారు.ఈ సమావేశానికి భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి,భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,బీర్ల ఐలయ్య,వేముల వీరేశం,మందుల సామెల్,మల్ రెడ్డి రంగారెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోల్లను వెంటనే ప్రారంభించాలి:సిపిఎం

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.10,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ముగ్దుంపల్లి గ్రామంలోని సొసైటీ మార్కెట్ కేంద్రాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ పరిశీలన చేసి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా సొసైటీ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి మార్కెట్ కు తెచ్చిన ధాన్యాన్ని రైతుల నుండి వెంటనే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ ఈద్ ఉల్ ఫితర్ నమాజ్ కు అందరూ ఆహ్వానితులు

శేరిలింగంపల్లి న్యూ హాఫీజ్ పేట్ ఏప్రిల్ 10 జనసముద్రం న్యూస్రంజాన్ ఈద్ ఉల్ ఫితర్ నమాజ్ కు అందరూ ఆహ్వానితులు జామ్ ఇ మస్జిద్ ఇ నూర్ కబ్రస్తాన్ మరియు ఈద్గా సంక్షేమ సంఘం ఆదిత్య నగర్ న్యూ హాఫీజ్ పేట్ సర్వే నెం 80, ఈద్ ఉల్ ఫితర్ నమాజ్ ఉదయం 9 గంటలకు జనాబ్ ముఫ్తీ సర్వర్ మౌలానా మరియు జనాబ్ అంజారు మౌలానా మరియు కమిటీ అధ్యక్షుడు జనాబ్ సయ్యద్ అహ్మద్ మొయినుద్దీన్ ఆధ్వర్యంలో రంజాన్ ఈద్ ఉల్ ఫితర్ నమాజ్ చదివించబడుతుంది దయచేసి అందరూ సమయానికి చేరుకొని నమాజ్ చదవగలరని కోరుతున్నాము.





## ఏప్రిల్ 22న నామినేషన్ వేయనున్న బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.10,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ మీడియా సమావేశం నిర్వహించారు.జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆయన ఏప్రిల్ 22న నామినేషన్ వేయనున్నట్లు తెలిపారు.ముందుగా యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకున్న అనంతరం బిఆర్ఎస్ శ్రేణుల ప్రజల అండదండలతో నామినేషన్ వేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## భా జా పా గిరిజన మోర్చా నియోజకవర్గ సమావేశము

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్:10భారతీయ జనతా పార్టీ దేవరకొండ గిరిజన మోర్చా నియోజకవర్గ సమావేశము టిటిడి కళ్యాణ మండపంలో నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్ , గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జి మల్లేష్ నాయక్ పాల్గొన్నారు వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీని మూడవసారి ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా పార్లమెంటు అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించడం కోసం ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని తెలంగాణ కోసం నరేంద్ర మోడీ చేసిన సంక్షేమల గురించి ప్రజలకు చైతన్య పరచాలని, ప్రతి తండాలో కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేయాలని, నరేంద్ర మోడీ పథకాలను వివరించాలని కోరారఈ సమావేశంలో దేవరకొండ గిరిజన మోర్చా అసెంబ్లీ కన్వీనర్ వడ్త్యా బిక్షపతి జాదవ్,టౌన్ అధ్యక్షులు గుండాల అంజయ్య యాదవ్, యస్ .టి. మోర్చా రాష్ట్ర మీడియా కన్వీనర్ వినోద్ రాథోడ్, యస్ టి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సంతోష్ నాయక్, ఎస్ టి మోర్చా మండల అధ్యక్షులు కొర్ర రాజు నాయక్,అంజి నాయక్, శంకర్ నాయక్,జయరాం నాయక్ నందు నాయక్,లచ్చిరాం నాయక్, రవీందర్ నాయక్ మరియు వివిధ నాయకులకు కార్యకర్తలు పాల్గొన్నారు



## ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జనసముద్రం న్యూస్ గాంధారిఎన్ ఎస్ యు ఐ ఆవిర్భవించి నేటికి 54 ఎల్లువుతోందని ఎల్లారెడ్డి నియోజకవర్గ అధ్యక్షులు సర్దార్ నాయక్ అన్నారు ఈ సందర్బంగా కార్యకర్తలు దేశ్వప్తంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ నేపథ్యంలో ఎల్లారెడ్డి నియోజకవర్గం గాంధారి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆవిర్భావ వేడుకల్లో మండల అధ్యక్షులు రహిమత్, సభ్యులందరికి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం కార్యకర్తలతో కలిసి మండల కేంద్రంలో కేక్ కట్ చేసి ప్రభుత్వ అషుపత్రి లో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్బంగా సర్దార్ నాయక్ మాట్లాడుతూ మన దేశ భవిషత్తును రూపొందించడంలో విద్యార్థుల పాత్ర ముఖ్యమని అన్నారు 1971లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ నేతృత్యంలో ఎన్ఎస్ఐ ఏర్పడిందని ఇందులో పని చేసిన చాలా మంది నాయకులు జాతీయస్థాయికి ఏదిగరన్నారు.విద్యార్థుల సంక్షేమం హక్కు కోసం నిరంతరం పోరాడుతుందని రాహుల్ గాంధీ ని దేశ ప్రధాని చేయటమే ఎన్ ఎస్ యు ఐ ద్యేంగా ప్రతి ఒక్కరూ సైనికులుగా పని చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో , స్టాఫ్ నర్స్ జన్ని, సాకారం, దేవి సింగ్, రాందాస్, గంగారాం ,సిత్రం, బలరాజ్, వినోద్,సంతోష్ ,ప్రశాంత్, సాయిరాం,రమేష్, రజినీకాంత్, సమేర్ ,రాజు,శ్రీనివాస్, భిల్ సింగ్, తదితరులు పాల్గొన్నారు



## శ్రీ క్రోధి నామ సంవత్సర త్రైత సిద్ధాంత ఉగాది తెలుగు క్యాలెండర్ వితరణ

ఎల్కతుర్తి ఏప్రిల్ 10 జన సముద్రం న్యూస్ త్రిమత ఏకైక గురువు ఆధ్యాత్మిక సామ్రాజ్య చక్రవర్తి శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల దివ్య ఆశీస్సులతో త్రైత సిద్ధాంత తెలుగు యుగాది క్యాలెండర్ హుస్నాబాద్ నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా,(త్రైత శకం 46,) కాల సూచిక తెలుగు క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఎంతో గొప్పవి అని దైవ జ్ఞానం ఉన్నవని ఇవి చదవటం వలన మానవుడు కర్మ నుండి బయటపడవచ్చు అని పేర్కొన్నారు అనంతరం త్రైత శకం తెలుగు క్యాలెండర్లను వితరణ చేయడం జరిగింది ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు నిరంజన్ మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి రచించిన ఈ జ్ఞాన తెలుగు కాల సూచికలో ఎన్నో భగవద్గీత వచనాలను జోడించి ప్రతి ఒక్కరికి సరళమైన భాషలో అర్థం అయ్యే విధానంగా జరిగిందని అన్నారు ఈ కాల సూచికలో ఇంకా చాలా విశేషాల్లో భాగంగా దేవాలయం సాంప్రదాయాల్లో ఆత్మజ్ఞానం తెలుగు పండగల విశిష్టత మరియు తెలుగు నెలల విశిష్టత త్రైత సిద్ధాంత భగవద్గీత శ్లోకముల సారాంశంతో పాటు ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు ఉన్న భగవద్గీత యొక్క సారాంశం ఇందులో పొందుపరిచినట్లు తెలిపారు తెలుగు అనుసరించుటకు వీలుగా తెలుగు తితులతో ఆంగ్ల తేదీలను పొందుపరచి తయారుచేసిన ఇటువంటి గొప్ప కాలసూచికను అందించడం ప్రజలందరూ హర్షించదగ్గ విశేష త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక ఎల్కతుర్తి అధ్యక్షులు సదా నిరంజన్ సిద్ధాంతి సభ్యులు శివ వెంకట్ రేవతి రాణి కల్పన క్షేత్రజ్ఞ సుమన్ కళ్యాణి పాల్గొన్నారు.



## లిభువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకు కృషి చేస్తాం

### నాంపల్లి జడ్పీటిసి ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి

జన సముద్రం న్యూస్ నాంపల్లి ఏప్రిల్ 10బుధవారం మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హైదరాబాదులోని తన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశానికి నాంపల్లి జెడ్పిటిసి సభ్యులు ఎలుగోటు వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం జడ్పిటిసి ఏవీ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం నిరంతరం కృషి చేస్తామని ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన భూకబ్జాదారులు కోటీశ్వరులు

ప్రభుత్వ భూమిని వెలికితీస్తున్న ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు కోర్టు చుట్టూ తిరగాలా

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 10 హైదరాబాద్ మల్కాజ్గిరి కు చెందిన వ్యక్తికి మహబూబాబాద్ లో ప్రభుత్వ భూమి నాసర్వే చెయ్యకుండా ప్రేక్షక పాత్ర పోషిస్తున్న రెవిన్యూ అధికారులు ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు నిర్మించిన వారిపై చర్యలు తీసుకోవాలి ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి సర్వే చేపించి ప్రభుత్వ భూమిని కబ్జాకు గురికాకుండా చూడాలి లేని పక్షాన ఈ భూకబ్జా విషయంలో సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తాం తేజావత్ వాసు నాయక్లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహబూబాబాద్ జిల్లా కోర్టు ముందు అంబేద్కర్ సెంటర్ వద్ద రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసు నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని సర్వే చేపించి ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం గురి కాకుండా కాపాడాలని కోరుతూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ పక్కనగల ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 551 లో కొంతమంది భూకబ్జా దారులు కబ్జా చేసుకుని చుట్టూ ఫెన్సింగ్ వేసుకుని ఉంటే మరి కొంతమంది ప్రభుత్వ భూములలో విలాసవంతమైన అక్రమ నిర్మాణాలు నిర్మించుకుని లక్షల రూపాయలకు అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు ఈ భూముల విషయంలో గతంలో లంబడి హక్కుల పోరాట సమితి మహబూబాబాద్ జిల్లా కమిటీ ఈ గిరిజన జిల్లాలో నిరుపేద గిరిజన కుటుంబాలకు ఇల్లు నిర్మించుకోవడానికి స్థలం లేని వారికోసం నివాసానికి గుడిసెలు వేసుకోవడానికి వెళ్తే అప్పటి తహసిల్దార్ పదిమంది గిరిజన ఎల్ హెచ్ పి ఎస్ నాయకులపై బైండ్ ఓవర్ కేసులు నమోదు చేయడం జరిగింది అదేవిధంగా ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వ్యక్తులు అదే ఎల్ హెచ్ పి ఎస్ నాయకులపై భూ ఆక్రమణ కింద ట్రస్పాస్ కేసు పెట్టడం జరిగింది ఈ కేసు విషయంలో నేడు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర జిల్లా నాయకులు మహబూబాబాద్ కోర్టులో హాజరు అయి కోర్టు చుట్టూ తిరుగుతుంటే ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన భూ కబ్జాదారులు కోట్ల రూపాయలను పడగెత్తుతున్నారు హైదరాబాద్ మల్కాజ్గిరి కు చెందిన దారావత్ బాలాజీ నాయక్ కు ఏ విధంగా ప్రభుత్వ భూమి చెందుతుందని ఆయన



అన్నారు కనుక ఈ భూమి ప్రభుత్వ భూమి నా పట్టా భూమిన అని తేలాలంటే సర్వే చేసి రిపోర్టు ఇవ్వాలని స్థానిక తాసిల్దార్ ను దరఖాస్తు చేసుకోవా వారు అయోమయంలో పడి జిల్లా ఎడి సర్వేయర్ ను సర్వే చేయాలని చెప్పి దాదాపు రెండు నెలలు గడుస్తున్నా కూడా ఇప్పటివరకు జిల్లా ఎడి సర్వేయర్ నిర్లక్ష్యం వహిస్తున్నాడు జిల్లా ఎడి సర్వేయర్ ను భూమిని సర్వే చేయాలని చాలాసార్లు కోరగా భూ కబ్జాదారులు ప్రైవేట్ వ్యక్తులు ఇచ్చే మామూళ్లకు ఆశపడి సర్వే చేయడానికి నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని వెంటనే ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ పక్కనగల భూమిని సర్వే చేపించి ప్రభుత్వ భూములను కబ్జా చేసుకుని చుట్టూ ఫెన్సింగ్ వేసుకున్న వారిపై మరియు అక్రమ నిర్మాణాలు నిర్మించుకుని లక్షల రూపాయలు దండుకుంటున్న భూ కబ్జాదారులపై చర్యలు తీసుకుని ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా రక్షణ కల్పించాలని కోరారు లేని పక్షాన భవిష్యత్తులో లంబాడి హక్కుల పోరాట సమితి మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని చెప్పారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ ఉపాధ్యక్షుడు భూక్య బాలాజీ నాయక్ ఇస్లావత్ నరేష్ నాయక్ బాదావత్ మదన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# కాలనీల అభివృద్ధి నా ప్రధాన లక్ష్యం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

**ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఇందిరా హిల్స్ కాలనీలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల కోసం కాలనీ లో పాదయాత్ర చేసిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ**

శేరిలింగంపల్లి ఆల్విన్ కాలనీ ఏప్రిల్ 10 జనసముద్రం న్యూస్ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూశేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. కాలనీవాసులు మాట్లాడుతూ కాలనీ లో మంచి నీటి సమస్య తీవ్రంగా ఉంది అని, తక్కువ ప్రెజర్ తో మంచి నీరు వదులుతున్నారు అని, సరిపడా మంచి నీరు విడుదల చేయడం లేదు అని తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నాం అని ఎమ్మెల్యే దృష్టికి కాలనీ వాసులు,మహిళలు విన్నవించుకున్నారు. కాగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూఇందిరా హిల్స్ కాలనీ లో నెలకొన్న మంచి నీటి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తానని,జలమండలి అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరించడం జరిగింది, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, మంచి నీటి సమస్య మళ్ళీ పునరావృతం కాకుండా చూడలని జలమండలి అధికారులకు ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అదేవిధంగా కాలనీ లో అసంపూర్తిగా మిగిలిపోయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజి (యు జి డి) పైప్ లైన్ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తయేలా చేస్తామని, కాలనీ క్షేత్ర స్థాయిలో స్వయంగా పర్యటించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు,అక్కడికి అక్కడే కొన్ని సమస్యలను పరిష్కరించడం జరిగినది. అదేవిధంగా కాలనీల లో నెలకొన్న నెలకొన్న వీధి దీపాలు, ఎలక్ట్రికల్ సంభందిత సమస్యలను కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకరావడం జరిగింది అన్ని సమస్యలపై



ఎమ్మెల్యే గాంధీ సానుకూలంగా స్పందించి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, డ్రైనేజీ, రోడ్లు, మంచి నీరు,విద్యుత్ దీపాలు వంటి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. కాలనీ వాసులు అందరూ కలిసి కాలనీ అభివృద్ధి లో భాగస్వాములు కావాలని, కాలనీ వాసులందరి సమిష్టి కృషి తో ఆదర్శవంతమైన కాలనీ గా తీర్చిదిద్దుతామని, ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు జిల్లా గణేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాశినాథ్ యాదవ్, చిన్నోళ్ల శ్రీనివాస్, రాజు, మల్లేష్, పద్మారావు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**ఎండిపోయిన పంటలను పరిశీలించిన బోయినపల్లి వినోద్ కుమార్**





ఎల్కతుర్తి మార్చి 10 జనసముద్రం న్యూస్ ఎల్కతుర్తి మండలం గోపాలపురం గ్రామంలో ఎండిపోయిన వరి పంటలను కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్. హుస్నాబాద్ మాజీ శాసనసభ సభ్యులు వోడితల సతీష్ కుమార్. హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్. లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు మొగిలి. కిషన్ రావు. ప్రసాద్. సంపత్ రావు. వీరస్వామి. ల పొలాలను చూసి వినోద్ కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల పరిపాలనలో ఇలాంటి పరిస్థితి ఎన్నడూ లేదని అన్నారు రైతుల కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు చూపుతో దేవాదుల ప్రాజెక్టు ద్వారా చెరువులు కుంటలు నింపి ప్రతి ఎకరాకు నీరు అందించేవారు. మీ కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి 200 ఎకరాలు పంట ఎండిపోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల గారడి తోటి అధికారంలోకి వచ్చి మీము అధికారంలోకి వస్తే క్వింటాల్ వరి ధాన్యానికి 500 బోనాస్ ఇస్తామని మాయమాటలు చెప్పి రైతులను నమ్మించిందని అన్నారు . అందరికీ పంట పెట్టుబడి సాయం కూడా అందించలేదని ధ్వజమెత్తారు. మీరు రెండు లక్షల రూపాయలు రుణాలు తీసుకోండి మేము అధికారంలోకి వచ్చిన తర్వాత మాఫీ చేస్తాము అని మాయమాటలు చెప్పి రైతులను మోసం చేసి అధికారంలోకి రావడం జరిగింది అన్నారు అధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం రైతులకు సాగు నీరు ఇవ్వలేని దుస్థితి లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు సతీష్ కుమార్ మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్టు నుండి నీరు తీసుకువచ్చే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోలేకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య విధానమని మండిపడ్డారు. కాంగ్రెస్ ను నమ్మి ప్రజలు ఓటు వేస్తే చివరికి వేసిన వారికి వెన్నుపోటు పొడిచిందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన ఉంటుంది రైతులు ఎవరు అధైర్య పడవద్దని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్. సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్. రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరి స్వామి. రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు భాస్కర్ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజు. స్థానిక ఎంపిటిసి యశోద రాజేశ్వరరావు. మండల యూత్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి. సోషల్ మీడియా మండల అధ్యక్షులు గుండేటి సతీష్ నేత. సీనియర్ నాయకులు గుండా ప్రతాపరెడ్డి. దేవేందర్రావు. నాగేశ్వర్.రాజు మాధవరావు. రాజేశ్వరరావు. సమ్మయ్య.శివాజీ.మదర్.రాజ్ కుమార్. రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్. యూత్ నాయకులు కృష్ణ సాయి. స్వామి రావు. కార్తీక్ . సాంబరాజు.అనిల్ రంజిత్ కుమార్.గణేష్.రైతులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్. :10దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనం నందు కవి సమ్మేళనం నిర్వహించడం జరిగినది. ఉగాది పురస్కరించుకొని తెలుగు నామ సంవత్సరం ప్రకారము, ప్రతి ఒక్కరూ నూతన సంవత్సర మరియు ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించినారు. అనంతరం తాము రాసిన కవిత్వాన్ని కవులు వినిపించారు. గాయకులు పాటలు పాడడం జరిగినది, అధ్యక్షుడు ఎన్ .వి.టి మాట్లాడుతూ దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ కళాకారులకు క్రీడాకారులకు ఎప్పుడు వెన్నంటి ఉంటుందని, ప్రతి సంవత్సరము ఉగాది రోజున ఉగాది పురస్కారాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలు సంపదలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా వారు అన్నారు. అనంతరం అధ్యక్షుడు ఎన్ వి టి, పి జే శాంసన్ , తాళ్ల సురేష్ సభ్యులతో కలిసి కవులని కళాకారులని శాలువలతో సత్కరించి మెమొంటోళ్లు అందజేసినారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, ఉమామహేష్, యస్ వెంకన్న, రాపోలు నిరంజన్, భాస్కర్, జగదీశ్వరా చారి, హోటల్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజు, పృధ్వి, శ్రీనయ్య, రాజకుమార్, రాహుల్, సన్మాన గ్రహీతలుపర్చ వాసుదేవరావు, ఉడుత సలేశ్వర్ యాదవ్, రంజాన్ బేగ్, మెరుగు శ్రీను,




త్రివేణి, లక్ష్మీనారాయణ, నల్ల నరసింహ, క్రాంతి, రాక్ స్టార్ రమేష్, డైరెక్టర్ వాసు, యస్ టి సింగర్ అమర్, బిక్షమయ్య, శ్రీనివాస్, నగేష్, శేఖర్, పియానో శేఖర్, డాన్స్ మాస్టర్ జగన్, క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు



## యాదాద్రి కొండపై దుకాణ సముదాయాలకు ధరల నియంత్రణ

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్. 10,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో కొబ్బరికాయల విక్రయాలు,పూలు,దండలు తదితర సామాగ్రిపై భక్తుల వద్ద అధిక ధరకు విక్రయిస్తున్నారని అధికారుల దృష్టికి రావడంతో చర్యలు చేపట్టారు. ఆలయ ఈవో భాస్కరరావు దుకాణ సముదాయాలు తిరుగుతూ ధరల నియంత్రణ బోర్డును షాప్ ముందు ఏర్పాటు చేయించారు. అధిక ధరలకు విక్రయించినట్లు తమ దృష్టికి వస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి ఘనంగా సువర్ణ పుష్పార్చన

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్. 10,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయంలో సువర్ణ పుష్పార్చన ఘనంగా నిర్వహించారు. స్వామివారికి అమ్మవారికి జరిగే ఈ వేడుకల్లో భక్తులు పాల్గొని తరించారు. ఆలయ ముఖ మండపంలో మొదటగా శ్రీమన్య సూక్త పారాయణం జరిపి ప్రత్యేకంగా బంగారంతో తయారు చేసిన 108 పుష్పాలను శ్రీవారి సన్నిధిలో ఉంచి అర్చన జరిపారు. ఈ సేవలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.



## డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిన రవికుమార్ యాదవ్

**కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి మద్దతుగా డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్**

శేరిలింగంపల్లి ఏప్రిల్ 10 జనసముద్రం న్యూస్చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఈరోజు ఉదయం కూకట్పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ కాలనీలో డివిజన్ అధ్యక్షులు భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీ ఇన్చార్జి రవికుమార్ యాదవ్, కన్వీనర్ రాఘవేంద్రరావు, కార్యవర్గ సభ్యులు రవీందర్ రావు, నరేష్, నరేందర్ రెడ్డి, మణి భూషణ్, కేశవ్ తో కలిసి పాదయాత్ర నిర్వహించిన రవి కుమార్ యాదవ్. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ దేశ శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా దేశాన్ని, రాష్ట్రాలను ఎంతో అద్భుతంగా చూసుకుంటూ అన్ని వర్గాల వారికి న్యాయం చేసే విధంగా సుపరిపాలన అందిస్తున్న నరేంద్ర మోడీ కి బలపరిచే విధంగా చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని భారతీయ జనతా పార్టీ ను భారీ మెజార్టీతో గెలిపించి మరొక్కసారి మోడీ సర్కార్ రావాలని కోరుకుంటూ, విద్యార్థులు, విద్యావేత్తలు,అనుభవజ్ఞులు,శాస్త్రజ్ఞులు, వివిధ రంగాలలో పరిజ్ఞానం ఉన్న మేధావులు ఈ దేశం లో బాగుండాలంటే మళ్లీ మోడీ సర్కారీ రావాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి డివిజన్, పాపి రెడ్డి కాలనీ ముఖ్య నాయకులు, డివిజన్ పదాధికారులు, మహిళా మోర్చా ,యువ మోర్చా, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జన్మదిన వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనసముద్రం న్యూస్. అశ్వరావుపేట మండలం అచ్చుతాపురం గ్రామానికి చెందిన జూపల్లి కోదండ వెంకట రామారావు ఆయన ప్రస్తుతం యూత్ కాంగ్రెస్ పార్టీ డిస్టిక్ జనరల్ సెక్రటరీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు,యొక్క జన్మదిన వేడుకలు అమ్మ సేవాసదనం లో ఆయన స్నేహితులు ఘనంగా నిర్వహించారు, ఆయన చేసే పలు సేవా కార్యక్రమాలలో ఎప్పుడు ఆయన వెన్నంటే ఉండే స్నేహితులు ఆయనతోపాటు పలు సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ ఉంటారు. అదేవిధంగా ఈరోజు అతని పుట్టినరోజుని పేద ప్రజల మధ్య జరపాలి అని స్నేహితుల నిర్ణయంతో అమ్మ సేవాసదనంలో ఉన్న వృద్ధులకు భోజనాలు ఏర్పాటు చేసి కేక్ కట్ చేశారు, మా మిత్రుడు రాబోయే రోజులలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ మరిన్ని పదవులు పొందాలని అదే మా ఆకాంక్ష అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నవీన్, కెపి షఫీ, లక్ష్మణ్, జ్యోతిష్, షఫీ, శ్రీను పాల్గొన్నారు.

## సిపిఎం పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ కి నామినేషన్ రుసుము 25000/- అందజేత



యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.10) జనసముద్రం న్యూస్ భువనగిరి సిపిఎం పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కామ్రేడ్ ఎం.డి.జహంగీర్ విజయాన్ని కాంక్షిస్తూ తుంగతుర్తి నియోజకవర్గం అర్వపల్లి మండల కేంద్రంలో జరిగిన తుంగతుర్తి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎం.డి జహంగీర్ కినామినేషన్ ఫీజు25000/- లను అందజేస్తున్న సూర్యాపేట పట్టణ కిరాణా ఫ్యాన్సీ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మిడి లక్ష్మీనారాయణ,జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా వీరయ్య,సూర్యాపేట ప్రముఖ వ్యాపారులు నరేంద్రుని విద్యాసాగర్,సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు,సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి,మల్లు లక్ష్మి సమక్షంలో నగదు అందజేశారు.

## "టెట్" దరఖాస్తు గడువు పొడిగింపు



జనసముద్రం న్యూస్ జమ్మికుంట ప్రతినిధి: 10 ఏప్రిల్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే "టెట్" (టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్) గడువు ను ఎట్టకేలకు 20 ఏప్రిల్ వరకు పొడిగిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

బి.ఎడ్, డి.ఎడ్ నిరుద్యోగుల నుండి ఎక్కువ మొత్తంలో విజ్ఞప్తులు రావడం మూలంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తు గడువు పొడిగింపు నిర్ణయం పై స్పందించింది.

సర్వీసులో ఉన్న టీచర్లు ఇంకా డైలమాలలోనే ఉండడంతో గతంలో కంటే తక్కువ మొత్తంలో దరఖాస్తులు వచ్చాయి.

మరోవైపు "టెట్" పేపర్-1, పేపర్-2 దరఖాస్తు ఫీజు భారం(రూ:1000) అధిక మొత్తంలో ఉండడంతో కొంత నిరుద్యోగులు కొంత నిరాశకు లోనవుతున్నారు.

"టెట్" పరీక్ష పై ఆసక్తి తగ్గిపోతుంది.

"టెట్" ఫీజు భారం తగ్గించాలని ఎన్నో విజ్ఞప్తులు వచ్చినప్పటికీ ప్రభుత్వం నుండి స్పందన కరువైందని నిరుద్యోగులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

"టీచర్ కొలువు" కావాలని నిరీక్షిస్తూ బి.ఎడ్, డి.ఎడ్ నిరుద్యోగ అభ్యర్థులు ఎదురు చూస్తున్నారు.

మరోవైపు ఇన్ సర్వీస్ టీచర్లు "పదోన్నతి" పొందాలంటే టెట్ పేపర్-2 తప్పనిసరిగా క్వాలిఫై కావాలని హైకోర్టు తీర్పు విలువడించిన విషయం విధితమే. యన్.సి.టి.ఇ. (నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్) నిబంధనలు కూడా విద్యాశాఖ కు ఆదేశించింది.

ఏది ఏమైనా "టెట్ పరీక్ష" కు నిరుద్యోగులు, ఇన్ సర్వీస్ టీచర్లు సన్నద్ధం అవుతున్నారు.

## కష్ట పడ్డ ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను గుండెల్లో పెట్టుకుని కపాడుకుంట ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

### ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం



జనసముద్రం న్యూస్,సదాశివ నగర్: ఎల్లారెడ్డి నియోజకవర్గం లో సదాశివనగర్ మండల పద్మాజివాడి గ్రామంలో గల రెడ్డి ఫంక్షన్ హాల్ నందు ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆధ్వర్యంలో సదాశివనగర్ మండల & గ్రామ స్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో సదాశివనగర్ మండల గ్రామాలలో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజారిటీ వచ్చేటట్టు కృషి చేయాలని టౌన్ మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. 10 సంవత్సరాలుగా ఎంపీ బీబీ పాటిల్ సదాశివనగర్ ప్రజలకు చేసింది శూన్యం, బీబీ పాటిల్ అధ్వర్యంలో సదాశివనగర్ మండల గ్రామాలలో ఎటువంటి అభివృద్ధి జరగలేదు అన్న విషయాన్ని గ్రామ ప్రజలలోకి బలంగా తీసుకుని వెళ్ళాలని కార్యకర్తలకు సూచించారు. ప్రతి గ్రామ కాంగ్రెస్ కమిటి సభ్యులతో వ్యక్తిగతంగా రివ్యూ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ కాంగ్రెస్ కమిటి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ నాయకులకు, కార్యకర్తలు పాల్గొన్నారు

## భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి కలిసిన కుమార్ మారేపల్లి టిపిసిసి సోషల్ మీడియ కోఆర్డినేటర్



జనసముద్రం న్యూస్ నాంపల్లి ఏప్రిల్ 10 భువనగిరి పార్లమెంట్ పరిది సోషల్ మీడియా విస్రృత స్తాయి సమావేశంలో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మర్యధపూర్వకంగ కలవడమైనది...

ఈ సమావేశంలో కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి సోషల్ మీడియా వేన్నుముక్కలాంటిదని సోషల్ మీడియా మరింత ఉత్సాహంగా పాల్గోనాలి అని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మునుగోడు కాంసెన్సీ సోషల్ మీడియా కార్యకర్తలు. నాంపల్లి మండల వివిధ గ్రామ టీపీసీ సోషల్ మీడియా కోఆర్డినేరు పాల్గొన్నారు

## పాఠశాలలకు వరుసగా నాలుగు రోజులు సెలవులు






జనసముద్రంన్యూస్ జమ్మికుంట(టౌన్)ప్రతినిధి: 10 ఏప్రిల్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు గుడ్ న్యూస్ చెప్పింది. ఈనెల 11న ఇప్పటికే రంజాన్ హాలిడే ఉండగా... తాజాగా 12న కూడా సెలవు ప్రకటించింది. కాగా 13న రెండో శనివారం, 14న ఆదివారం కావడంతో వరుసగా పాఠశాలలకు నాలుగు రోజులు సెలవులు వస్తున్నాయి. పాఠశాలలు ఈనెల 15న సోమవారం రోజున తిరిగి తెరచుకోనున్నాయి.

దీంతో విద్యార్థులలో ఆనందోత్సాహాలు మిన్నంటాయి.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు శ్యామ్ గౌడ్



యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.10,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ హైదరాబాద్ లోని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నివాసంలో భువనగిరి పార్లమెంట్ రివ్యూ మీటింగ్ లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్.

## రాహుల్ నీ ప్రధాని చేయ్యడమే లక్ష్యం గా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త లక్ష్యం పని చేయాలి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 10 మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలో మహబూబాబాద్ పార్లమెంట్ నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ కేంద్ర మంత్రి శ్రీ పోరిక బలరాం నాయక్ గెలుపుకొరకు మహ-బాద్ పార్లమెంటు ఎన్నికల ఇంచార్జి రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు మరియు ఇల్లందు శాసన సభ్యులు శ్రీ కోరం కనకయ్య ఆదేశం ప్రకారం ఈరోజు మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మండలం లోనీ గౌరరాం ఉమ్మడి జీపీ లోని గురిమేళ్ల, వినోబానగర్ గౌరరాం ,కోడిపుంజు తండా ల ముఖ్యకార్యకర్తలతో సమావేశమై గడిసిన అసెంబ్లీ ఎన్నికలో ప్రతీకార్యకర్త ఎంతో కష్టపడి పనిచేసారు. ఆ ఎన్నికలో ఏ బూతులో ఏ పార్టీ అభ్యర్థి కీ ఎన్ని ఓట్లు వచ్చాయి. అప్పటి పరిస్థితి లో ప్రజలు పలు రకాలుగా అలోచించి ఎవరికీ నచ్చినట్టు గా ఓటు వేశారని. ఫలితాలు వచ్చిన తరువాత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం మరి. ముఖ్యగా ఇల్లందు నుండి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కోరం కనకయ్య 57వేల మెజారిటీ తో పాటు మొదటి సారి ప్రభుత్వం ఏర్పాటు చేసిన పార్టీ అభ్యర్థి గెలువడం ఇల్లందులో ఇదే మొదటి సారి కావడం. అభివృద్ధి లో వెనుక పడిన మన ప్రాంతాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ కార్యక్రమలనీ ప్రజల వద్దకు తీసుకవేళ్ళాలని అభివృద్ధి లో ముందువరుసలో ఉంచాలి అంటే ఎమ్మెల్యే తో పాటు ఎంపీ తోడు ఉంటే మనం కోరుకున్న అభివృద్ధినీ వీరి సాధ్యం అవుతుంది కనుక ప్రజలకు పై విషయాలు తెలియజేసి అసెంబ్లీ ఎన్నికలో ఇతర పార్టీలకు వేసిన ఓటర్ను కూడా. మన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ పోరిక బలరాం నాయక్ చేతి గుర్తు పైన ఓటు వేసేవిదంగా ఓటర్సలను కలిసి ఓటును అభ్యర్థిచాలని నాయకులను కార్యకర్తలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బయ్యారం మండల కాంగ్రెస్ అద్యక్షుడు శ్రీ కంబాల ముసలయ్య బయ్యారం సొసైటీ చైర్మన్ శ్రీ మూల మధుకర్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపి,మాజీ మండల అధ్యక్షుడు సొసైటీ డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్ ,జిల్లా కార్యదర్శి ముల్కురి వీరరెడ్డి ,బయ్యారం మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## జగనన్న ప్రభుత్వంలో పేదల జీవన స్థితిగతులు మెరుగయ్యాయి

### ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న తోట వాణి ,తోట శ్రీనిధి







గోకవరం.జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 10. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి అమలుచేస్తున్నసంక్షేమపథకాలువలనపేదలజీవనస్థితిగతులుమారుతున్నాయని జగ్గంపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం సతీమణి తోట వాణి , మరియు తోట శ్రీనిధి అన్నారు. బుధవారంగోకవరంమండలంతంటికొండ గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో సంబంధిత నాయకులతో కలిసి ఇంటింటా ప్రచార కార్యక్రమంలో భాగం గా ,ఈ ఐదేళ్లలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ జగనన్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ఆమె కోరారు..ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్రంలో పేదరిక శాతం తగ్గిందన్నారు. అలాగే సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేరే విధంగా వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి వికలాంగులకు వృద్ధులకు ఇంటి వద్దకే పెన్షన్ సౌకర్యం కల్పించారాన్నారు. రాష్ట్రంలో విద్య వైద్య రంగానికి అధిక ప్రాముఖ్యత కల్పించి ఎన్నో విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. పేదరికం చదువుకి ఆటంకం కాకూడదనే లక్ష్యంతో అమ్మ ఒడి, విద్యాదీవెన,వసతి దీవెన, విద్యాకానుక వంటి పథకాలను అమలు చేయడమే గాక విద్యా రంగంలో మన విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో రాణించడానికి వీలుగా ఇంగ్లీషు మీడియం విద్య ప్రవేశ పెట్టారన్నారు. ఆరోగ్యశ్రీ పథకం రూ 2.50 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచి పేదలకు ఆరోగ్య భద్రతను కల్పించారన్నారు.. ఇటువంటి సంక్షేమ ప్రభుత్వానికి అందరూ తమ మద్దతు ప్రకటించాలని రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుపై తమ అమూల్య ఓటును వేసి నియోజక వర్గం లో తోట నరసింహాన్ని అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా మరోసారి గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బదిరెడ్డి అప్పన్న దొర, బదిరెడ్డి రెడ్డయ్య, ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, సొసైటీ చైర్ పర్సన్ దాసరి చినబాబు, ఉభయగోదావరి ఎస్సీ జోనల్ ఇన్చార్జి గుల్లా ఏడుకొండలు, వైస్ ఎంపీపీ మడికి మైనర్ బాబు, అక్షింతల రాజా, బదిరెడ్డి సుబ్బారాయుడు, రాంబాబు, కిల్లాడి అప్పారావు, చిట్టిబాబు, బదిరెడ్డి శేషగిరి, బదిరెడ్డి సూర్యనారాయణ, బత్తుల శ్రీను, అచ్చిబాబు,ఇజ్జిన కిరణ్, అంబటి ప్రసన్న, బత్తుల నానాజీ, టౌన్ కన్వీనర్ వీర్ల వెంకటేశ్వర్లు తదితర నాయకులు పాల్గొన్నారు

## బస్సులు సిద్ధం మీటింగ్ కి వెళ్ళటంతో ఇబ్బందులు పడ్డ విద్యార్థులు



జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 10, పల్నాడుజిల్లా,మాచర్లనియోజకవర్గంవెల్దుర్తి, దుర్గి. బుధవారం స్కూల్ పిల్లల కి ఎగ్జామ్ ఉన్నా గాని ఆర్టీసీ అధికారులు అదేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్న పార్టీలు చేపట్టిన మీటింగ్ కి ఆర్టీసీ బస్సులు పంపటం వల్ల విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అయినా సాయంత్రం 5గం.లకి పిడుగురాళ్ళ లో జరిగే సిద్ధం మీటింగ్ కి ఉదయం నుంచే బస్సులు కేటాయించి పంపటం ఏంటంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక నుండైనా ఆర్టీసీ అధికారులు విద్యార్థులను ఇబ్బంది పెట్టకుండా చూడాలని కోరుతున్నారు. చేసేది లేక విద్యార్థులు ఒక బండి మీద ముగ్గురు, నలుగురు ఎక్కి స్కూల్ కి వెళ్ళవలసి వస్తుంది. కొంతమంది విద్యార్థులైతే నడుచుకుంటూ స్కూల్ కి చేరుకుంటున్నారు.

## రైతాంగ సమస్యల పరిష్కరించాలని వినతి



యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.10, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ వద్ద అఖిలభారత రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రంలో నెలకొన్న రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టరేట్లో వినతి పత్రం అందించారు.

ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంట అకాల వర్షాలతో ఈదురు గాలులతో పంట నేలమట్టమైన రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు.

## డిండి మండల కేంద్రంలో ముస్లిం సోదరులకు నిత్యవసర సరుకుల పంపిణి



జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 10:డిండి ప్రతినిధి: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వడ్త్యా రమేష్ నాయక్ సహకారంతో నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలో బుధవారం ముస్లింలకు నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొని,ముస్లిం సోదరీ సోదరీమణులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసి 21 మంది నిరుపేద ముస్లిం కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరమోని శ్రీను,బల్మూల తిరుపతయ్య,గుర్రం సురేష్,మేడమోని నిరంజన్,డిండి పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు ఎం.డి రషీద్,పున్న లింగమయ్య,జూలూరు వెంకటేష్, ఎస్.కె పీర్ మహమ్మద్,మునగపాటి శ్రీను,ఇస్మాయిల్, మోహినొద్దీన్,పున్న లక్ష్మణ్,మూడవత్ బాసు,బికుమాండ్ల వినోద్,కాసుల శ్రీనివాస చారి,ఎండీనజీర్,షౌకత్, వానరాసి లక్ష్మయ్య, వానరాసి శ్రీను,సైదులు తదితరులు పాల్గొన్నారు.



## పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా నిట్టు వేణు నియామకం



చొప్పదండి(జనసముద్రం న్యూస్): పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడుగా కాంగ్రెస్ నాయకులు నిట్టు వేణు నియామకం... తన నియామకానికి సహకరించిన బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంకు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డికి పట్టణ అధ్యక్షులు తిరుపతి గౌడ్ కి మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి కి కౌన్సిలర్ మానస గంగయ్య గౌడ్ కి క జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుర్రం రమేష్ గౌడ్ కు జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కదారి శంకర్ మాజీ సర్పంచ్ మునిగాల సుధాకర్ గౌడ్ నిజానపురం చందు సంబోజి సునీల్ బోడిగె శ్రీనివాస్ శంకర్ కళ్యాణపు శ్రీనివాస్ జహంగీర్ కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు

## కారంపూడి లో జరిగిన "ఇంటింటికి జూలకంటి" కార్యక్రమంలో పాల్గొన్న జూలకంటి బ్రహ్మారెడ్డి





జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 10,
పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి. ఎన్నికల ప్రచారంలో భాగంగా కారంపూడి పట్టణంలోని వ్యాపారస్తుల షాపుల వద్దకు వెళ్లి వైసీపీ ప్రభుత్వం, స్థానిక శాసనసభ్యులుచేసినమోసాలను,అక్రమాలను,అరాచకాలను ప్రజలకు వివరించి, రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల ద్వారా ఇచ్చే సంక్షేమం గురించి ప్రజలకు తెలియజేసిన జనసేన, బిజెపి బలపరిచిన తెలుగుదేశం పార్టీ మాచర్ల నియోజకవర్గం అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి .
ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా టిడిపి నాయకులు మరియు కారంపూడి వైస్ ఎంపీపీ కర్ణ అమర సైదారావు , కారంపూడి మండల తెలుగుదేశం, జనసేన,బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యల పరిష్కరించాలని వినతి



యాదాద్రి భువనగిరి జిల్లా
ఏప్రిల్.10,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ వద్ద అఖిలభారత రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రంలో నెలకొన్న రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టరేట్లో వినతి పత్రం అందించారు.
ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంట అకాల వర్షాలతో ఈదురు గాలులతో పంట నేలమట్టమైన రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు.

## అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



యాదాద్రి భువనగిరి జిల్లా
ఏప్రిల్.10,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ భువనగిరి లోని అంబేద్కర్ నగర్ అర్బన్ కాలనీలో జరిగిన ఈసీసీడే కార్యక్రమంలో భువనగిరి సీడీపీఓ ఎం.స్వరాజ్యం పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలను పిల్లలు తల్లులు సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని కోరారు.అనంతరం 3+,4+ పిల్లలకు ప్రోగ్రెస్ కార్డులు అందజేశారు.
ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కే.పద్మ,అంగన్వాడీ టీచర్లు కే.సునీత,సిహెచ్.రూప అంబేద్కర్ నగర్,అర్బన్ కాలనీ తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసిన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు గౌడ్





యాదాద్రి భువనగిరి జిల్లా
ఏప్రిల్.10,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా మసీదు వద్ద ముస్లిం సోదరులకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమంలో కొండమడుగు మాజీ సర్పంచ్ లతా రాజేష్ బాబు,ఉప సర్పంచ్ రంగా కృష్ణవేణి గోపాల్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేషు హనుమంతరావు,అరిగె వెంకటేష్,రాము,బండమీది శ్రీరామ్ గౌడ్,పట్నాల విజయ్ మరియుకాంగ్రెస్‌పార్టీనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు బిఆర్ఎస్ పార్టీ డిండి మండల అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర రావు



జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 10: డిండి ప్రతినిధి:
రంజాన్ పర్వదినం రమదాన్,ఈద్ ఉల్ ఫితర్ సందర్భంగా డిండి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర రావు తెలంగాణలోని ముస్లిం సమాజానికి,డిండి మండలంలోని ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్‌ఉపవాసదీక్షల మాసం క్రమశిక్షణ, ఆధ్యాత్మిక చింతన, దాతృత్వం,ప్రేమ,క్షమ,దయ, ఉపకారం,సోదరభావం,
ఐక్యతను పెంపొందిస్తుందని పవిత్ర ఖురాన్ అవతరించిన మాసంలో ముస్లింలు ఉపవాసాలు ఉంటూ ఆధ్యాత్మిక చింతనతో ప్రత్యేక ప్రార్థనలు,దానధర్మాలు చేస్తుంటారన్నారు.తెలంగాణ సమాజం మత సామరస్యానికి పెట్టినది పేరని ఆయన వివరించారు.ముస్లింలు తమ ఉపవాస దీక్షలు విరమించి భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యులు,బంధుమిత్రులతో కలిసి రంజాన్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకోవాలని మండల భారాస అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర రావు ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

